## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:13 | శనివారం ఆగస్ట్ 22, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 22 మంది భారతీయులు ఉన్న రెండు నౌకలు హైజాక్



యెమెన్, సోమాలియా తీరాల్లో వేర్వేరు ఘటనల్లో.. 22 మంది భారతీయుల తో ప్రయాణిస్తోన్న రెండు వాణిజ్య నౌకలను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు . ఈ విషయాన్ని సోమాలియా షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పేజీ 2లో ▶

- 22 మంది భారతీయులు హైజాక్ ఘటనల్లో చిక్కుకున్నారు.
- 2 వాణిజ్య నౌకలు సముద్ర దొంగల వశం.
- సోమాలియా తీరంలో 'లుటుఫ్' హైజాక్.
- ఇందులో 6 మంది భారతీయులు.
- యెమెన్ తీరంలో 'ఎం.టి. సిబు 1' హైజాక్.
- ఇందులో 16 మంది భారతీయులు.
- నావికుల విడుదలకు చర్యలు కొనసాగుతున్నాయి.

## ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య 'అతి సాన్నిహిత్యం'..



2లో..

### విద్యార్థుల ఫిర్యాదు

- మధ్యప్రదేశ్‌లో ఘటన వెలుగులోకి.
- ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య అతి సాన్నిహిత్యం.
- సమయానికి ముందే తరగతులు ముగింపు.
- విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు ఆరోపణలు.
- విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు.
- విచారణలో సన్నిహిత సంబంధం నిర్ధారణ.
- ఇద్దరినీ వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు.

### పర్యటనపై కేంద్రం బ్రేక్

## రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దు



- మధ్యప్రదేశ్‌లో ఘటన వెలుగులోకి.
- ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య అతి సాన్నిహిత్యం.
- సమయానికి ముందే తరగతులు ముగింపు.
- విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు ఆరోపణలు.
- విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు.
- విచారణలో సన్నిహిత సంబంధం నిర్ధారణ.
- ఇద్దరినీ వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు.

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దయింది. కేంద్ర విదేశాంగశాఖ అనుమతి నిరాకరించడంతో పర్యటన రద్దు చేసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి లండన్ పర్యటనలో ఉన్నారు.

ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 23న లండన్ నుంచి అమెరికా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో లండన్ నుంచే హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు సంబంధించి ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి యూకే, యూఎస్ పర్యటనకు చాలా రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. అయితే, యూకే పర్యటనకు మాత్రమే విదేశాంగశాఖ అనుమతించింది. అమెరికా పర్యటనకు అనుమతివ్వలేదు.

**దిగ్భ్రాంతికి గురిచేసింది: సీఎం రేవంత్‌రెడ్డి**

యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతించకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. తన పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించారని పేర్కొన్నారు. రాజకీయ కోణంలో పర్యటనను అడ్డుకోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. " కేంద్ర నూతన విద్యా విధానాన్ని అమలు చేయటమే నా లక్ష్యం. తెలంగాణకు అత్యుత్తమ విద్యాసంస్థలు తీసుకురావడమే నా లక్ష్యం. ప్రపంచస్థాయి సంస్థలను తీసుకురావటమే పర్యటన ఏకైక ఉద్దేశం. నా విదేశీ పర్యటన వికసిత్ భారత్‌కు దోహదపడుతుందని భావించా. దేశ నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని నమ్ముతాను" అని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరో వైపు.. అమెరికా పర్యటన కొనసాగించాలని అధికారుల బృందానికి సీఎం ఆదేశించారు. అన్ని ఎంవోయూలు యథాతథంగా చేసుకోవాలని, వర్సిటీలతో భాగస్వామ్య ఒప్పందాలను ఖరారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పేజీ 2లో ▶



## రాయదుర్గంలో రికార్డు ధర.. ఎకరా రూ.264 కోట్లు

హైదరాబాబాద్: నగరంలోని రాయదుర్గం లో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తాలో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. వేలంలో కనీస ధర రూ.175 కోట్లు, డిపాజిట్ రూ.10కోట్లుగా టీజీఐఐసీ నిర్ణయించింది. బిడ్డర్లు డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్ వేలంలో పాల్గొన్నారు. ఖరీదైన భూమి కావడంతో స్థిరాస్తి సంస్థలు పోటీపడి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్ఎన్ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని దక్కించుకుంది.

## చెప్పాల్సింది కమిటీకి చెప్పా..

### సీఎం వచ్చాక మాట్లాడతా: కొండా సురేఖ



2లో

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్



2లో

## మంత్రి కొండా సురేఖను బహిష్కరించాలి:

### 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల డిమాండ్

- కొండా సురేఖపై 18 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఆగ్రహం
- పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్
- సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు
- కొండా సురేఖ భాషతో పార్టీకి నష్టం అని ఆరోపణ
- కేటీఆర్--సమంత అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యేలు



2లో

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీకి చెందిన 18 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు తీవ్రంగా ఖండించారు. మంత్రి కొండా సురేఖను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

## షావుకారు జానకి మృతికి సంతాపం

### ప్రముఖ నటి ఆకస్మిక మరణం

- ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి
- నందమూరి కుటుంబంతో ప్రత్యేక అనుబంధం
- 75 ఏళ్ల సుదీర్ఘ నటనా ప్రస్థానం



**అమరావతి, ఆగస్టు 21 :** ప్రముఖ అలనాటి నటి షావుకారు జానకి (94) ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 400కు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అవార్డులు పొందిన ఆమె, భౌతికంగా దూరమైనా పాత్రల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పేజీ 2లో ▶

### షావుకారు జానకి మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

విభిన్న పాత్రలతో మెప్పించిన నటి

పేజీ 2లో

## మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

- విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్
- పొరుగు తీరప్రాంతాలకు సమాచారం
- ఆచూకీ లభించేవరకు విరామం లేదు
- కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి



2లో..



## అమరావతి అభివృద్ధికి రైతుల త్యాగాలే ఆధారం

- తుళ్లూరు శివాలయ పునఃప్రారంభం
- రైతులతో ప్రత్యేక అనుబంధం
- రిటర్నబుల్ ప్లాట్లలో పనులు
- త్వరలో ఎలివేటెడ్ కారిడార్

**అమరావతి, ఆగస్టు 21 :** రాజధాని నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ సమయంలో తాను రైతుల కుటుంబంలో ఒకడిగా ఉండి పనిచేశానని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. తుళ్లూరులో పురాతన శివాలయ పునఃశంకుస్థాపన మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రైతుల త్యాగాలు, పోరాటాల వల్లే అమరావతి తిరిగి రాజధానిగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

**మౌలిక వసతుల కల్పన**

అమరావతిలో రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లలో రోడ్లు, మౌలిక వసతుల పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పేజీ 2లో ▶

## ఇంద్రకీలాద్రిపై నూతన భవనాల ప్రారంభం

- రూ.52.50 కోట్లతో నూతన వసతులు
- రెండో ఘాట్ రోడ్డుకు సన్నాహాలు
- ఏడు అంతస్తుల మల్టీలెవెల్ భవనం
- దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

2లో..



# సంపాదకీయం

## ఆహా.. నేను ఒక్కరోజు ప్రధానినైతే!

భారతదేశం 80వ స్వాతంత్ర్య సంవత్సరంలోకి ప్రవేశించిన శుభ తరుణమిది. ఈ గొప్ప దేశానికి నేను ఒకే ఒక్క రోజు ప్రధానమంత్రిగా ఉన్నా ఎర్రకోట ప్రాకారం నుంచి నేను వెలువరించే స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఎలా ఉండాలో ఊహించేందుకు సాహసించాను. ఆ ఆలోచనా ఫలితమే ఇది:

ఈ రోజు నేను కేవలం ఒక ప్రధానమంత్రిగా కాకుండా మీ ప్రధాన సేవకుడిగా ఇక్కడ నిలబడ్డాను. ప్రధాన సేవకుడు అనే మాటను మీరు వినే ఉంటారని నాకు తెలుసు. అయితే నేను చెప్పినవి చేస్తాను, వాగ్దానాలు నెరవేరుస్తాను. పదవీ బాధ్యతలు చేపట్టిన నెలరోజులలోనే నేను, నా మంత్రులు అందరూ తమ సువిశాల అధికారిక లుట్యెన్స్ బంగ్లాల నుంచి చిన్న గృహాలకు మారాలని నిర్ణయించాను. అనవసర విదేశీ యాత్రలను విరమిస్తాను. అవార్డు ప్రదానాల కార్యక్రమాలకు వెళ్లకూడదని నిశ్చయించుకున్నాను. ప్రభుత్వ హోర్డింగులు, బిల్లు బోర్డులు, వాణిజ్య ప్రకటనల్లో నా బొమ్మ ఉండకూడదని నా పార్టీకి సూచించాను, ముఖ్యమంత్రులందరికీ ఆదేశాలు జారీ చేశాను. వ్యక్తిపూజకు రోజులు చెల్లిపోయాయి. ప్రజాస్వామ్యమనేది ఏకవ్యక్తి ప్రదర్శన ఎంత మాత్రం కాదు.. ప్రధానమంత్రి పదవి తాత్కాలికమే. గణతంత్ర రాజ్యమే శాశ్వతం. ఈ శుభవేళ మరో వాగ్దానం చేస్తున్నాను. భారత ప్రభుత్వం ఏ ఒక్క నిర్దిష్ట మతంతోనూ తనను తాను గుర్తించుకోదు. నేను మతాన్ని పాటిస్తాను. అయితే ఆ మతాచరణలు నా ఇంటికీ, మనస్సాక్షికి మాత్రమే పరిమితం. ప్రధానమంత్రిగా నాకు ఒకే ఒక్క పవిత్ర గ్రంథం ఉన్నది: భారత రాజ్యాంగం. అవినీతిని తుదముట్టించేందుకు నిశ్చయించుకున్నాను.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ జెన్‌జీకి ఒక విషయాన్ని సూటిగా చెప్పదలుచుకున్నాను. మిమ్ములను తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమాపణలు చెబుతున్నాను. ప్రశ్నపత్రాల లీక్‌లు, ఉద్యోగాల అలభ్యతపై మీ ఆగ్రహం, అసంతృప్తి ఎంత తీవ్రంగా ఉన్నాయో మేము తక్కువగా అంచనా వేశాము. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, సోషల్ మీడియా పోస్ట్‌లు, హ్యాష్‌ట్యాగ్‌ల ద్వారా మీకు సన్నిహితమవచ్చని భావించాము. అది తప్పు అని అర్థమయింది. యువజనులు నిరసనగా వీధుల్లోకి వచ్చినప్పుడు ఒక ప్రజాస్వామిక వ్యవస్థ మొదటి ప్రతిస్పందన వారి మౌనం వహించేలా చేయడం కాదు, లేదా వారిని 'దిమాగి నక్సల్స్'గా, దేశద్రోహులుగా చూడడం అంతకంటేకాదు, యువత సమస్యలను సానుభూతితో వినడము, పట్టించుకోవడమే.

స్వాతంత్ర్య శతాబ్ది(2047) నాటికి అందరికీ ఉద్యోగాలు లభించేలా చేయడమే నా లక్ష్యం. కృత్రిమ మేధ లక్షలాది ఉద్యోగాలను హరించివేస్తోంది. పని ప్రదేశం తీరుతెన్నులను ఆటోమేషన్ మార్చివేస్తోంది. అయితే ప్రతి సాంకేతిక విప్లవమూ కొత్త అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఆ నూతన అవకాశాలను అందిపుచ్చుకునేలా యువజనులను మనం సంసిద్ధపరచవలసిన అవసరమున్నది. 1991లో ఆర్థిక వ్యవస్థను సరళీకరించి అపూర్వ అభివృద్ధిని సాధించాము. 2026లో మన ఆలోచనలను సరళీకరించుకోవల్సిన సమయం ఆసన్నమయింది. నాకు సన్నిహితులుగా వరిగణన అవుతున్న ఏ వ్యాపారవేత్తకూ అనుకూలంగా నిర్ణయాలు తీసుకోనని మీకు హామీ ఇస్తున్నాను.

భారతీయ మహిళలకు నా సందేశం ఏమిటంటే బేటీ బచావో, బేటీ పఢావో (ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లకు చదువు చెప్పండి) అనేది ఒక శక్తిమంతమైన నినాదం. అయితే ప్రభుత్వాల పాలనాదక్షతను నినాదాల ప్రాతిపదికన నిర్ణయించకూడదు. చేపట్టిన కార్యక్రమాలు సాధించిన ఫలితాల ఆధారంగానే ప్రభుత్వాల పనితీరుపై తీర్పు ఇవ్వాలి. ఇక నుంచి ప్రతి ఎన్నికలలోనూ 50శాతం టిక్కెట్లను మహిళలకే ఇవ్వాలని నా పార్టీ స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నది. సాధికారత గురించిన ప్రసంగాలు మహిళలకు అవసరం లేదు. వారికి భద్రత, అవకాశాలు, సమాన అధికారాలు అవసరం. వీటిని తక్షణమే కల్పించడం ప్రభుత్వ బాధ్యత.

ఇక ఇప్పుడు పార్లమెంటు గురించి మాట్లాడతాను. ప్రతి బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు అడిగే ప్రశ్నకు సమాధానాలు ఇస్తుంటాను. ప్రజాస్వామ్యం అంటే మీ ప్రత్యర్థి నోరు మూయించే కళ కాదు, వారికి సమాధానమిచ్చే కౌశలం. సరే, నా మీడియా స్నేహితులకు ఒక సంతోషకరమైన విషయం చెప్పదలిచాను.

## లోకుల గాంధీ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రొట్టెలు, పాలు పంపిణీ

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 21**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీ.శే. లోకుల గాంధీ 5వ వర్ధంతి సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ఆసుపత్రికి వచ్చిన రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు అందజేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొయ్యూరు మండల బీజేపీ కార్యకర్తలు మేడిబోయిన శంకర్, గాలి దేవుడు, కాకరి ఉష తదితరులు పాల్గొన్నారు. లోకుల గాంధీ స్మారకార్థం ప్రతి ఏడాది సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## చెప్పాల్సింది కమిటీకి చెప్పా..

### సీఎం వచ్చాక మాట్లాడతా: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ (ఫైల్‌ఫొటో) అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. "నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను"అని కొండా సురేఖ అన్నారు.

ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు.

మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

మొదటిపేజీ తరువాయి

గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం భారత తీర రక్షక దళం చేపట్టిన గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోస్ట్‌గార్డ్ అసిస్టెంట్ కమాండింగ్ అధికారి రంజిత్ కుమార్‌తో అధికారులు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక హెలికాప్టర్‌తో సముద్రంలో ముమ్మరంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు.

**సరిహద్దుల్లో అప్రమత్తం**

మత్స్యకారుల బోటు వివరాలను మయన్మార్, పోర్ట్‌బ్లెయిర్, బంగ్లాదేశ్ సరిహద్దు తీరప్రాంత కోస్ట్‌గార్డ్ అధికారులకు పంపినట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లోనూ గాలింపు కోసం అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బోటు ఆచూకీ లభించనప్పటికీ సెర్చ్ ఆపరేషన్‌లో విరామం ఉండదన్నారు. ఈ నెల 24 తర్వాత బాధ్యతలు చేపట్టే అధికారి కూడా గాలింపు కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ భరోసా**

మత్స్యకారులను క్షేమంగా తీసుకొచ్చేందుకు కోస్ట్‌గార్డ్, నేవీతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, బోటు ఆచూకీ లభించేవరకు అన్ని మార్గాల్లో గాలింపు కొనసాగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## అమరావతి అభివృద్ధికి రైతుల త్యాగాలే ఆధారం

మొదటిపేజీ తరువాయి



ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. త్వరలో మూడో విడత పనులు సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవేతో కలిపే మూడో విడత పనులు, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పనులను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## షావుకారు జానకి మృతికి సంతాపం

మొదటిపేజీ తరువాయి

తీరని లోటు షావుకారు జానకి మృతి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. తమ నందమూరి కుటుంబంతో ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ తొలి చిత్రం 'షావుకారు'తోనే ఆమె వెండితెరకు పరిచయమై 'షావుకారు జానకి'గా ప్రసిద్ధి చెందారని తెలిపారు.

మరపురాని పాత్రలు

దేశంలోనే 75 ఏళ్ల సుదీర్ఘ నటనా ప్రస్థానం కలిగిన ఏకైక నటిగా ఆమె ఎన్నో మరపురాని పాత్రలతో మెప్పించారని కొనియాడారు. 'పెద్దిపుల్లయ్య', 'రామ్ – రహీమ్', 'వేములవాడ భీమకవి' వంటి పలు చిత్రాల్లో ఆమెతో కలిసి నటించిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

## షావుకారు జానకి మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 21 :**

ప్రముఖ నటి షావుకారు జానకి కన్నుమూయడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న ఆమె తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో సుమారు 400 చిత్రాల్లో నటించారని పేర్కొన్నారు. కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారని తెలిపారు. షావుకారు జానకి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఇంద్రకీలాద్రిపై నూతన భవనాల ప్రారంభం



మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, ఆగస్టు 21 :**

ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం రూ.52.50 కోట్లతో నిర్మించిన అన్నప్రసాద సదనం, మహాప్రసాద భవనాలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఆలయ సమగ్ర అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**మౌలిక వసతుల విస్తరణ**

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కుమ్మరిపాలెం నుంచి 700 మీటర్ల మేర రెండో ఘాట్ రోడ్డు నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. టీటీడీ స్థలంలో 15 వేల మందికి ఉపయోగపడేలా ఏడు అంతస్తుల మల్టీలెవెల్ పార్కింగ్ భవనం, నూతన కేశఖండనశాల, 25 అడుగుల శంకరాచార్యుల విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.

**ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు**

రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. తాగునీరు, పాలు, ప్రసాదాల పంపిణీ, పారిశుద్ధ్యం, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

## 22 మంది భారతీయులు ఉన్న రెండు నౌకలు హైజాక్

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 17న సోమాలియా తీరంలో కామెరూన్ పతాకంతో వెళ్తోన్న 'బలుఖ్' అనే కార్గో నౌక హైజాక్ అయ్యింది. తుర్కియే ఆయుధాలను తరలిస్తోన్న ఆ నౌకలో 10 మంది సిబ్బంది ఉండగా.. వారిలో ఆరుగురు భారతీయులు కాగా.. మిగిలిన వారు తుర్కియే, జార్జియా, సెర్బియాకు చెందినవారు. మొగదిషులోని సైనిక శిక్షణా కేంద్రానికి ఆయుధాలు, కమ్యూనికేషన్, శాటిలైట్ పరికరాలను తరలిస్తుండగా.. సోమాలియా తీరంలో రెండు చిన్న పడవల నుంచి 8మంది సాయుధులు నౌకలోకి ప్రవేశించి హైజాక్ చేశారు.

ఆగస్టు 20న మరో ఘటనలో.. యెమెన్ తీరానికి సమీపంలో ఎరిత్రియా జెండాతో వెళ్తోన్న 'ఎంటీ సిబు 1' అనే చమురు ఉత్పత్తుల ట్యాంకర్‌ను సముద్ర దొంగలు హైజాక్ చేశారు. ఇందులో ఉన్న 20మంది సిబ్బందిలో 16మంది భారతీయులు కాగా.. మిగిలిన వారు సిరియా, సూడాన్, ఇరాక్‌లకు చెందిన వారు. ప్రస్తుతం వారంతా పైరేట్స్ చెరలోనే ఉన్నారు. ఈ రెండు ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోందని.. సముద్రపు దొంగల నుంచి నావికులను సురక్షితంగా విడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఈ విషయంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ ఇంకా స్పందించలేదు.

## ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య 'అతి సాన్నిహిత్యం'..

మొదటిపేజీ తరువాయి

సన్నిహితంగా గడిపేందుకు ఓ ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ సమయానికి ముందే తరగతులు ముగిస్తున్నారు. దీనిపై విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ (మీంసృప్తుఖ్యాతీఖంవప్త)లోని ఛింద్వాడాలో చోటుచేసుకుంది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బీచ్ ఖజీరా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు.. అదే స్కూల్‌లోని మహిళా టీచర్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. ఏకాంతంగా గడిపేందుకు.. సమయం కంటే ముందుగానే తరగతులు ముగించి, విద్యార్థులను ఇళ్లకు పంపించేస్తున్నారు.

వారి తీరుతో విసిగిపోయిన విద్యార్థులు జిల్లా కలెక్టరేట్‌ను ఆశ్రయించి.. ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గిరిజన వ్యవహారాల శాఖ సహాయ కమిషనర్ సత్యేంద్ర సింగ్‌ను కలెక్టర్ ఆదేశించారు. విచారణలో ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధం ఉందని తేలడంతో వారిని వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు. సదరు ఉపాధ్యాయుల స్థానంలో కొత్త అతిథి ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతివ్వని కేంద్రం

మొదటిపేజీ తరువాయి

**లండన్ పర్యటనలో సీఎం..**

రెండ్రోజుల క్రితం దిల్లీలో నీడబ్ల్యూసీ సమావేశానికి వెళ్లిన ముఖ్యమంత్రి .. అక్కడి నుంచి నేరుగా లండన్ చేరుకున్నారు. ఇవాళ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను ఆయన సందర్శిస్తారు. సాయంత్రం ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఈపీఎల్ ఫుట్‌బాల్ ప్రజంటేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 22న కేంబ్రిడ్జ్ బృందంతో సమావేశం కానున్నారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్‌లోని సెనేట్ హౌస్‌ను, సాయంత్రం లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శిస్తారు. ఆగస్టు 23న సీఎం లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు బయలుదేరతారు.

## మంత్రి కొండా సురేఖను బహిష్కరించాలి:

మొదటిపేజీ తరువాయి

కొండా సురేఖ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించే విధంగానే ఉందని, కేటీఆర్, సమంత అంశంలో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీకి తలనొప్పిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ సభ్యులు కానీ, అనామకులైన కొండా సుష్మిత కాంగ్రెస్ ఎమ్మెల్యేను పట్టుకొని అడ్డగోలుగా మాట్లాడుతుందని, ఇంతకంటే బజారు కల్చర్ ఎక్కడా ఉండదని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి నిర్ణయాలను వ్యతిరేకిస్తున్న వాళ్లకి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. కొండా సురేఖకు నోటీసులు ఇస్తే, నా బిడ్డ మాటలకు నాకు సంబంధం లేదని బుకాయిస్తుందని ఆరోపించారు. సంబంధం లేకపోతే ముఖ్యమంత్రిపై కూతురు చేసిన వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మీరు మాట్లాడుతున్న తప్పుడు భాషకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మూల్యం చెల్లిస్తున్నారని, మీరు మాత్రం మీ పదవిని ఎంజాయ్ చేస్తూ పార్టీని ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డి ఎవరు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డి ఎగిరెగిరి పడుతున్నాడు. మునుగోడు ఉప ఎన్నికల్లో నీ గతి ఏమైందో తెలుసు కదా అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. ఏ పార్టీలో అయినా క్రమంగా గొడవలు లేకుండా ఉన్నావా కొండా సురేఖ? ఒక్క ఎమ్మెల్యేతో అయినా మంచి సంబంధాలు ఉన్నాయా ? నీ బిడ్డ మాట్లాడుతుంటే వెనుక బ్యానర్లో నీ ఫోటో ఉంటది, నీకు నీ బిడ్డ వ్యాఖ్యలకు సంబంధం లేదు అనడం ఏంటి? అంటూ విమర్శలు చేశారు. ఇంకెన్ని రోజులు నీ బ్లాక్‌మెయిల్‌తో పాలిటిక్స్ నడిపిస్తావని దుయ్యబట్టారు.

పార్టీలోనే కొన్ని గుంట నక్కలు కొండా సురేఖ వెనకాల ఉన్నాయని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రక్తం తాగింది చాలు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కొండా సురేఖకు సూచించారు. పార్టీ బహిష్కరించక ముందే వెళ్లిపోతే మంచిదని హితవు పలికారు. మీడియా సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, బీర్ల ఐలయ్య , మధుసూదన్ రెడ్డి , రేపూరి ప్రకాష్ రెడ్డి , దొంతి మాధవరెడ్డి, మందుల సామేల్ , వెడ్మ బొజ్జు , వేముల వీరేశం, ఋయ్యని మనోహర్ రెడ్డి , కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , బత్తుల లక్ష్మా రెడ్డి , బాలు నాయక్ , వీర్లపల్లి శంకర్ , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , చిక్కుడు వంశీకృష్ణ ,బల్మూరి వెంకట్, బస్వరాజు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మంత్రి వివేక్ ముఖాముఖి నిర్వహించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖ పరిధిలోకి తెచ్చిన నేపథ్యంలో విద్యార్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఒక్కో అంశంపై మంత్రి వారికి స్పష్టత ఇచ్చారు. ఫీజులు, పరీక్షలు, ఈసెట్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వివరించారు. ఇప్పటికే చదువుతున్న విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలగదని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్‌లలో అభివృద్ధి, ఆధునిక సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలతో అనుసంధానం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు.

# ఆమనగల్లు లో ఘనంగా సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాలు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

శ్రావణమాసంలోని పవిత్రమైన శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ సత్యసాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ఆమనగల్లు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి మందిరంలో సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

హిందూ సంప్రదాయంలో శ్రావణమాసానికి విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా శ్రావణ శుక్రవారం రోజున శ్రీ వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. సుమంగళి స్త్రీలు కుటుంబ శ్రేయస్సు, భర్త ఆయురారోగ్యాలు, సంతాన సౌభాగ్యం, ఇంటిల్లిపాదీ సుఖసంతోషాల కోసం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు.

ఈ సందర్భంగా ఆమనగల్లు సత్యసాయి మందిరాన్ని అత్యంత సుందరంగా అలంకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య సామూహికంగా సుమారు 50 వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి



ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి ఆశీస్సులు పొందారు.

శ్రీ సత్యసాయి బాబా బోధించిన "ప్రేమించు -- సేవచేయు" అనే సేవా భావనకు అనుగుణంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తిలో సేవాభావం, సేవలో మానవత్వం ఉండాలనే సత్యసాయి బాబా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమితి నిరంతరం కృషి చేస్తోందన్నారు.

వ్రత కార్యక్రమం అనంతరం నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు, పట్టణ ప్రజలకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమానికి సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్, డాక్టర్ దొంతు పుల్లయ్య, గోల్డ్ రాము, గోల్డ్ బ్రహ్మం, నాగిళ్ల లింగం, ఎన్.ఆర్. ప్రభాకర్, రామాచారి, అప్పం తిరుపతయ్య, ఆర్టీఏ శేఖర్, శంకర్, అల్లాజి, పోలిశెట్టి శ్రీనివాస్, ఉప్పు శ్రీశైలం, పోలిశెట్టి నందు, గందె శేఖర్, ఆలేటి నారాయణ సార్, కృష్ణారెడ్డి, గాజుల శ్రీనివాస్, గంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మహిళా భక్తుల్లో దొంతు విజయలక్ష్మి, దొంతు సంధ్య, అప్పం అలివేలమ్మ, బొంతు కృష్ణవేణి, శైలజ, అశ్వినీ, గందె కృష్ణవేణి, కృష్ణవేణి, పోలిశెట్టి సింధు, పోలిశెట్టి ధనలక్ష్మి తదితరులతో పాటు సత్యసాయి భక్తులు, స్థానిక మహిళలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజంలో ప్రేమ, ఐక్యత, మానవత్వం, సేవాభావాన్ని పెంపొందించడమే సత్యసాయి సేవా సమితి ప్రధాన లక్ష్యమని తెలిపారు. భక్తుల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# విద్యార్థుల చేతిలో ఉపాధ్యాయురాలి హత్య అత్యంత బాధాకరం: దీజీవీ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు నాంపల్లి నల్లగొండ**

నాగార్జున గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్య ఘటనను భారతీయ జనతా యువమోర్చా (దీజీవీ) నాంపల్లి మండల శాఖ తీవ్రంగా ఖండించింది ఈ సందర్భంగా దీజీవీ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులే ఈ ఘటనకు పాల్పడినట్లు వెలువడుతున్న సమాచారం అత్యంత బాధాకరమని అన్నారు విద్యార్థుల చేతిలో ఒక ఉపాధ్యాయురాలు ప్రాణాలు కోల్పోవడం సమాజం మొత్తం ఆలోచించాల్సిన పరిస్థితిని తీసుకొచ్చిందన్నారువిద్యార్థుల భవిష్యత్తును కేవలం చదువు మార్కుల పరంగానే కాకుండా వారి ప్రవర్తన స్నేహాలు అలవాట్లు మానసిక స్థితిపై కూడా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు చిన్న వయసులోనే విద్యార్థులు చెడు వ్యసనాలు మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వం పోలీస్ శాఖ తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు పాఠశాలలు



కళాశాలల సమీపంలో ఉన్న వైన్ షాపులు బెల్ట్ షాపులు అక్రమ మత్తు పదార్థాల విక్రయ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను డిమాండ్ చేశారు విద్యాసంస్థల పరిసరాల్లో పోలీసుల నిఘాను మరింత పెంచి విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉందని నాంపల్లి సతీష్ సూచించాడు

# ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ ను సన్మానించిన టీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 21 మెట్‌పల్లి:**

ఇటీవల ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎశమేని గణేష్ ను టీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మెట్‌పల్లి పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎశమేని గణేష్‌తో పాటు ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి ఎండి ఉస్మాన్, కౌన్సిల్ మెంబర్ కాతా వినయ్, మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ యూనియన్ కోశాధికారి మాతంగి శ్రావణ్‌లను టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గం డాక్టర్ రఘు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ మెట్ పల్లి ప్రాంతానికి చెందిన ఎశమేని గణేష్ ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషకరమైన విషయమన్నారు. కార్మికుల సమస్యలపై అవగాహనతో, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడే నాయకత్వం




అవసరమని పేర్కొన్నారు. కార్మిక వర్గానికి ఎప్పుడు, ఎలాంటి సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి పోరాటం చేయాలని, కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తానని డాక్టర్ రఘు తెలిపారు. త్వరలోనే కార్మికుల కోసం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన కార్మిక సంఘ ల నాయకులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన బాధ్యతను పదవి గా కాకుండా కార్మికుల హక్కుల కోసం పోరాడే బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు అవసరమైన సందర్భాల్లో కార్మికుల తరఫున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడం, అసంఘటిత రంగ కార్మికులను సంఘటితం చేయడం, వారి హక్కులపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ లింగంపల్లి సంజీవ్, రాజన్న, కోరుట్ల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట పోలీస్ స్టేషను వార్షిక తనిఖీ ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట.**

పోలీస్ వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్‌లో వివిధ వర్టికల్స్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు.

పేకాట, కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించడంతో పాటు, దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్ట్ చేయాలని సూచించారు. చోరీకి గురైన ఆస్తి




రికవరీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని, ఈ-సాక్ష్య, నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం సైబర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్--112కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పర్యావరణం పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ నాగరాజు, ఎస్సైలు యయాతి రాజు, రాజేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురువుల పరిరక్షణలో విద్యార్థులు సన్మార్గంలో నడవాలి పోలేపాక వెంకటయ్య

**జన సముద్రం న్యూస్ నాంపల్లి నల్లగొండ ఆగస్టు 21**

గురువు అంటే కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదు ఒక విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందిస్తూ మంచి చెడులను వివరిస్తూ భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉంటుంది అలాంటి గురువుల పట్ల విద్యార్థులు గౌరవం క్రమశిక్షణ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది కానీ నేటి సమాజంలో కొంతమంది యువత మద్యంగంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై విచక్షణ కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది మత్తు ప్రభావంలో మానవత్వాన్ని మంచి చెడుల మధ్య తేడాను మరిచి హింసకు పాల్పడటం అత్యంత దురదృష్టకరం ముఖ్యంగా విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులపై దాడులకు పాల్పడటం సమాజం తీవ్రంగా ఆలోచించాల్సిన అంశం ఇటీవల కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య ఘటన తీవ్ర విషాదాన్ని ఆందోళనను కలిగించింది విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసే ఒక గురువు ఇలాంటి దారుణ ఘటనకు బలికావడం సమాజంలో హింస మత్తు పదార్థాల ప్రభావం యువతలో పెరుగుతున్న



విచక్షణారాహిత్యంపై మరోసారి చర్చ జరగాల్సిన అవసరాన్ని తెలియజేస్తోంది ఒక గురువును హత్య చేయడం అంటే కేవలం ఒక వ్యక్తి ప్రాణాన్ని తీసుకోవడం మాత్రమే కాదు విద్యార్థులకు జ్ఞానం క్రమశిక్షణ సన్మార్గం నేర్పించే ఒక విలువైన వ్యవస్థపై దాడి చేయడమే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యాసంస్థలు పోలీసులు ప్రజాప్రతినిధులు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాంతం కుటుంబాలను కన్నీళ్లలో ముంచే ప్రమాదం ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన స్నేహాలు అలవాట్లపై శ్రద్ధ పెట్టాలి పిల్లలతో భయంతో కాకుండా స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సరైన మార్గంలో నడిపించాలి విద్యార్థుల భవిష్యత్తు కేవలం మార్కులు ఉద్యోగాలు సాధించడంలోనే లేదు మంచి మనిషిగా ఎదగడం తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం గురువులను గౌరవించడం సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం కూడా విద్యలో భాగమే యువత తమ శక్తిని మత్తు హింస వైపు కాకుండా విద్య క్రీడలు ఉపాధి సమాజ సేవ వంటి సానుకూల మార్గాల్లో వినియోగించాలి రూపా రెడ్డి హత్య వంటి ఘటనలు ఇకపై పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి గురువులను కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడమే యువత మేల్కొని మత్తుకు దూరంగా ఉండి మానవత్వాన్ని కాపాడుతూ తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది గురువులను గౌరవిద్దాంమత్తు పదార్థాలకు దూరంగా ఉందాం హింసను విడనాడుదాం విద్యతోవిజ్ఞానంతో మానవత్వంతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం

# రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారు: సామ మహేందర్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా (ఆగస్ట్ 21)**

ఎన్నికల సమయంలో 'మార్పు' పేరుతో ప్రజలకు, రైతులకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం మాజీ సెక్రెటరీ సామ మహేందర్ రెడ్డి విమర్శించారు.

రైతులకు అండగా నిలుస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల హామీల అమలు, రైతుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని సామ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులు, ప్రజలు ప్రభుత్వ పాలనను నిశితంగా గమనిస్తున్నారని అన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం తగ్గే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

"రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. ప్రజలే తగిన సమయంలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారు" అని సామ మహేందర్ రెడ్డి అన్నారు.

# రూపారెడ్డి దారుణ హత్య కు మద్దతుగా అమనగల్ లో నిరసన ర్యాలి..

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

నల్లగొండ జిల్లా లోని పాఠశాల కరస్పాండెంట్ రూపా రెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ ఆమనగల్ ట్రస్మా డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు యాజమాన్యం పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ట్రస్మ ఆమనగల్లు డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్బిమల్ల శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన నిరసన ర్యాలీ కి ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడుగుల, వెల్దండ మండలాల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయ బృందాలు వందల సంఖ్యలో తరలివచ్చారు. ఈ మేరకు పట్టణంలోని జాతీయ రహదారిపై భారీ ఊరేగింపు నిర్వహించి రూపారెడ్డి హత్య కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలపై దాడులను ఖండిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు . విద్యారంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి జీవిత భద్రతపై ప్రభుత్వం తగిన భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై బెదిరింపులు,




భౌతిక దాడులు , వేధింపులు జరగకుండా ప్రత్యేక జిల్లా పోలీస్ నోడల్ అధికారి వ్యవస్థను నియమించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులపై దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో అధికారికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు రూపారెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా ట్రస్మ ప్రతినిధులు అల్లాజిగౌడ్, అవ్వారి శివలింగం, అవ్వారి నిరంజన్, గోలి శ్రీనివాసులు, కోట్ల వెంకటేష్, చంటి, కమటం శేఖర్,యు. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణస్వామి, ఆంజనేయులు, జంగయ్య గౌడ్, రామస్వామి గౌడ్, తిరుమలేష్, శ్రీశైలం, రమేష్, విట్టల్, నరేష్. తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, 2026:**
ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో కొనసాగుతున్న ఎస్.టి. బాలుర వసతి భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎస్.టి. వసతి గృహ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొని, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా





అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఓ.పి. రిజిస్టర్, వార్డు, ల్యాబ్, మందుల నిల్వలను పరిశీలించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న గర్భిణుల ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు విధులలో అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులలో సాధారణంగా నమోదు అయ్యే వ్యాధుల వివరాలను తెలుసుకొని వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాల, భోజన శాల, వసతి గదులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.
అనంతరం జన్నారం మండలం కిష్టాపూర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన ఇతర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓ.పి. రిజిస్టర్, వార్డు, మందుల లభ్యత, వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల హాజరు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై వివరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల తహసిల్దార్ తో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారులో యువతి మృతదేహం.. ఎల్కతుర్తిలో దారుణ ఘటన





**ఎల్కతుర్తి, ఆగస్టు 21(జనసముద్రం**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో దారుణ ఘటన వెలుగుచూసింది. రోడ్డు పక్కన మూడు రోజులుగా పార్కింగ్‌లో ఉన్న కారులో గుర్తుతెలియని యువతి మృతదేహం లభ్యమైంది.కారు నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారు యజమానిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అనంతరం కారు డిక్కీని తెరవగా బెడ్‌షీట్‌లో చుట్టి ఉంచిన యువతి మృతదేహం బయటపడింది. కారు ఇటీవల అద్దెకు ఇచ్చినట్లు యజమాని పోలీసులకు తెలిపినట్లు సమాచారం.ప్రాథమిక దర్యాప్తులో యువతిని కరీంనగర్‌లో హత్య చేసి, మృతదేహాన్ని ఎల్కతుర్తికి తీసుకొచ్చి కారులో ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఘటనాస్థలాన్ని డీసీపీ ధారా కవిత పరిశీలించారు.నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, హత్యకు గల కారణాలు, మృతురాలి పూర్తి వివరాలను తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు 302, 201 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి,



**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, 2026:**
జిల్లాలోని ఎంపిక చేయబడిన గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం పారుపల్లి, ఆయేపెల్లి గ్రామాలలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రీ-సర్వే పనుల పురోగతి క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా కొనసాగుతుందని, రీ-సర్వే ప్రక్రియకు రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.రీ-సర్వే పనులను నిర్దేశిత విధానాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మెషిన్,

**•మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, 20226:**
జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించేందుకు “ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ పంపిణీ పథకము” క్రింద ఆటోమేటిక్ కుట్టు మిషన్ లను 100 శాతం రాయితీతో అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హ్ట్టజా:‌//ట్రశీఎఎం.ఎష్ట్రస్త్ర.ట్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని,



నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరాదరణకు గురైన వితంతు, ఒంటరి, వికలాంగులకు, అనాద మహిళలకు, టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెల్లరేషన్ కార్డు / ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీస అక్షరాస్యత 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రము కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయము గ్రామీణులకు 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ వాసులకు 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. 2023-24 సంవత్సరంలో బి.సి. ఒకేషనల్ స్కీమ్ స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక లబ్ది పొందిన వారు అర్హులు కారని, పథకము మంజూరు కొరకు దరఖాస్తుదారులు డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత కుల, ఆదాయ, నివాసం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యా అర్హతలు, టైలరింగ్ శిక్షణ / అనుభవం తదితర ధృవీకరణ పత్రాలతో గ్రామీణులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, పట్టణ వాసులు మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 13వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఆన్లైన్ చేసిన దరఖాస్తును సంబంధిత అధికారికి సమర్పించనిచో ఆ ధరఖాస్తు పరిగణలోకి తీసుకోబడదని తెలిపారు.

## కారులో యువతి మృతదేహం.. ఎల్కతుర్తిలో దారుణ ఘటన





**ఎల్కతుర్తి, ఆగస్టు 21 (జనసముద్రం):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో దారుణ ఘటన వెలుగుచూసింది. రోడ్డు పక్కన మూడు రోజులుగా పార్కింగ్‌లో ఉన్న కారులో అంకతి మానస అనే యువతి మృతదేహం లభ్యమైంది. కారు నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారు యజమానిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అనంతరం కారు డిక్కీని తెరవగా బెడ్‌షీట్‌లో చుట్టి ఉంచిన యువతి మృతదేహం బయటపడింది. కారు ఇటీవల అద్దెకు ఇచ్చినట్లు యజమాని పోలీసులకు తెలిపినట్లు సమాచారం.ప్రాథమిక దర్యాప్తులో యువతిని కరీంనగర్‌లో హత్య చేసి, మృతదేహాన్ని ఎల్కతుర్తికి తీసుకొచ్చి కారులో ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఘటనాస్థలాన్ని డీసీపీ ధారా కవిత పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, హత్యకు గల కారణాలు, మృతురాలి పూర్తి వివరాలను తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు 302, 201 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి,

**•తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, 2026:**
వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా మేనేజర్లతో వానాకాలం 2026-27కు సంబంధించి ధాన్యం సేకరణ, నిల్వలు, సిఎంఆర్ బియ్యం సరఫరా తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మాట్లాడుతూ వానాకాలం 2026-27 ధాన్యం సేకరణకు జిల్లాలో అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి, వాటిని అన్ని విధాలుగా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా




నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు సమావేశాలు నిర్వహించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమ వద్ద ఉన్న సి.ఎం.ఆర్. బియ్యాన్ని త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని, నిర్దేశిత గడువులోగా సి.ఎం.ఆర్. బియ్యం అందజేయని మిల్లర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం.ఆర్. బియ్యం బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కఠినంగా చర్యలు చేపట్టాలని, బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాసంగి 2022-23కు సంబంధించిన వేలం ధాన్యం బకాయిలను నిర్ణీత గడువులోగా పూర్తిగా చెల్లించాలని, గడువులోగా బకాయిలు చెల్లించని సంబంధిత వ్యక్తులు/మిల్లర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని ఎఫ్.పి. షాపులలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని నిబంధనల ప్రకారం వేలం వేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని తెలిపారు. వానాకాలం ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేస్తూ, ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.
జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22వ తేదీన జిల్లాలో కోర్టులు ప్రారంభం,

**మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, 2026:**
ఈ నెల 22వ తేదీన జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలలో కోర్టులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమాపాక చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని మందమర్రి పట్టణంలో కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ - కమ్ - జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును, మధ్యాహ్నం 12 గంటలకు బెల్లంపల్లి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.




## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**•వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి ఉత్తమ్ ఆదేశాలు**

**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 21: (కోహెడ ప్రసాదరావు)**
పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.
శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై రాష్ట్ర నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి



చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ , పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, నీటి పారుదల శాఖ ఎస్ఈ, డిఈ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, 2026:**
ఈ నెల 22వ తేదీన జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లాలోని జైపూర్ లో గల ఎస్.టి.పి.పి. అతిథి గృహంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య తో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# వల్లభాపురం శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**•వరలక్ష్మీ అమ్మవారి కృపతో అందరికీ ఆయురారోగ్యాలు: శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి**

**ఎల్కతుర్తి ఆగస్టు 21: (జనసముద్రం)**

శ్రావణ మాసంలోని శుభ శుక్రవారం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన ఈ వ్రత కార్యక్రమం భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వరలక్ష్మీ అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వ్రత పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. భక్తులు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక



వాతావరణంతో నిండిపోయింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరశైవ జంగమ దూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ... శ్రావణ మాసంలోని శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం అత్యంత విశిష్టమైనదని తెలిపారు.వరలక్ష్మీ అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.భక్తులందరూ భక్తిశ్రద్ధలతో వ్రత కార్యక్రమంలో



పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.వరలక్ష్మీ వ్రత కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, కోడం రమేష్ జ్యోతి, ఉడుత ప్రసాద్ మమత, పడిదల స్వామి రావు అరుణ, అంబాల వేణు సౌందర్య, అంబాల తిరుమల నవ్య శ్రీ, అంబాల కిషోర్ పద్మ, అంబాల రాంబాబు మౌనిక, సౌమ్య, పూజిత, స్నేహిత, సుశాంత్, నాగరాజు, కార్తీక్ గ్రామస్తులు, భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# చిల్లమూరు రామాపురంలో అనుమతులు లేని అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు.

## అధికారుల సహకారమా.. పార్టీ నేతల అండదండలా

**•చిల్లమూరు రామాపురం చెరువులో అక్రమ గ్రావెల్ తవ్వకాలు..!!**

**నెల్లూరు, ఆగస్టు 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

గూడూరునియోజకవర్గంలోని, చిట్టమూరు మండల పరిధిలో ఉన్న చిల్లమూరు రామాపురం-పరిపాలనాపరంగా సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉంది. ఆ గ్రామ ఇరిగేషన్ చెరువు నుండి ఓ గుత్తేదారుడు అక్రమంగా, ఏ శాఖ అనుమతులు లేకున్నా వారం రోజులుగా భారీ యంత్రాలతో మట్టి తవ్వితరలించుకుపోతున్నారు. ఇటీవల సూళ్లూరుపేట ఆర్డీఓ కంటపడిన మట్టితో ఉన్న టిప్పర్ వాహనాన్ని ఆపి విచారించి ఎటువంటి అనుమతులు లేవన్నట్లు గుర్తించారు. అక్రమ మట్టి తరలింపు వ్యవహారం లో అధికారుల పాత్ర ఉందా, పార్టీ నేతల హస్తశీ ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గుత్తేదారు అటు మైనింగ్, ఇటు ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అనుమతులు లేకుండానే రామాపురం చెరువులో రోజుకు వందలాది యూనిట్ల మట్టి తరలించకపోతున్న ఏ అధికారి స్పందించి చర్యలు చేపట్టకపోవడం వెనుక మతలబు ఏమిటన్నది అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిట్టమూరు మండల రెవెన్యూ తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లిన మాకు సంబంధంలేనివిషయమని, ఇది ఇరిగేషన్ శాఖ అధికారులకు సంబంధించినదని తప్పుకున్నారు.



రామాపురం చెరువు లోపల చదునుగా ఉన్న ప్రాంతం అంతా టిప్పర్ మునిగిపోయేంత లోతైన గోతులు మయంగా మారింది. కాంట్రాక్టర్ మాత్రం నా పని నాది.. ఎవరు అడ్డొచ్చినా ఆపేదే లేదన్నట్లుగా నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా చెరువు మట్టిని తోడేస్తున్నారు. అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు సజావుగా సాగడానికి గుత్తేదారునికి అధికార పార్టీ ఆశీర్వాదాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ తంతు మనకు ఏమాత్రం సంబంధం లేనట్లే అన్నరీతిలోవ్యవహరిస్తున్నారు. రామాపురం గ్రామంనుండిమొలకలపూడి గ్రామం మీదుగా నాయుడుపేట జాతీయ రహదారికిఅనుసంధానంగా ఉన్న బీటీ రోడ్డు బీటలు వారి గుంతల మయంగా మారింది. బాగున్న రోడ్డు వారి వాహనాలు వెళ్లడంతో అత్యధిక లోటు ఉన్న లారీల తాకిడికి బీటీ రోడ్డు సామర్థ్యం కోల్పోయి అస్తవ్యస్తంగా మారుతుంది.అంతేకాకుండా మల్లాం నాయుడుపేట రోడ్డుపై మట్టి వాహనాలు అత్యధిక వేగంతో వెళ్లడం ఆ రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర, పలు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రతి పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేసిన, నేడు ఆయన ఆదేశాలు అమలు కాక దొరికినంత దోచుకో, అందినంత దాచుకో అన్న రీతిలో అక్రమ మట్టి వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న గ్రావెల్, మట్టి తవ్వకాల మాఫియా సూత్రధారులను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజానీకం అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణం అక్రమ వ్యాపారాలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆగస్టు 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు

**•ఓటర్ల జాబితాలను పరిశీలించి, క్లెయిమ్‌లు--అభ్యంతరాలు సమర్పించుకోవాలి**

**•జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 21**

అల్లూరి జిల్లా పాడేరు

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 22, 23, 29, 30 తేదీల్లో రెండు వారాంతాల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ప్రచార దినాలను నిర్వహించనున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ ప్రత్యేక ప్రచార దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ అధికారులు ( బి. ఎల్. ఓ. ఎస్ ) అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిధంగా రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాం) కూడా అందుబాటులో ఉండి, ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియలో భాగస్వామ్యం వహిస్తారని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకుని తమ పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉంచిన ముసాయిదా ఓటర్ల జాబితా (డ్రాఫ్ట్ ఎలక్టరల్ రోల్ ) మరియు సంబంధిత జాబితాలను పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా అసడ్ (ఆబ్సెంట్ షిఫటెడ్ డూప్లికేట్ , డిసెసేది ) జాబితాలతో పాటు నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలను కూడా పరిశీలించుకోవాలని తెలిపారు.తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో ప్రతి ఓటరు స్వయంగా పరిశీలించుకోవాలని, పేరు గల్లంతు కావడం, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉండటం వంటి అంశాలను గుర్తిస్తే నిర్దేశిత విధానం ప్రకారం క్లెయిమ్‌లు, సవరణలు లేదా అభ్యంతరాలను సమర్పించుకోవాలని కలెక్టర్ కోరారు.అసడ్ జాబితాలో గైర్హాజరు (ఆబ్సెంట్ ), వేరే ప్రాంతానికి మారిన (షిఫటెడ్ ), ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన (డూప్లికేట్ ), మరణించిన (డిసెసేది ) ఓటర్లకు సంబంధించిన వివరాలు ఉంటాయి. అర్హత కలిగిన ఓటరు తన పేరు పొరపాటున తొలగించబడిందని లేదా( అసడ్ )లో తప్పుగా చేర్చబడిందని గుర్తించినట్లయితే, సంబంధిత నిబంధనల ప్రకారం క్లెయిమ్ సమర్పించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా, ఓటర్ల జాబితాలో అనర్హమైన లేదా తప్పుగా ఉన్న నమోదు ఉన్నట్లు గుర్తించినట్లయితే, సంబంధిత నిబంధనల ప్రకారం అభ్యంతరం నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం, పరిశీలన మరియు పారదర్శకతను పెంపొందించేలా (బి. ఎల్. ఏ ఎస్.)కూడా ఈ ప్రత్యేక ప్రచార దినాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు.జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ ప్రత్యేక ప్రచార దినాలను సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు, క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలను సకాలంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిషాంతి విజ్ఞప్తి చేశారు.తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు ఓటర్ల జాబితాను ఖచ్చితమైనదిగా, సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వామ్యం అందించాలని ఆమె కోరారు.

# సాలాబాద్ లో ఇంటింటికి తెలుగుదేశం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఆగస్టు21:**

సాలాబాధ పంచాయతీ లోని పెన్నా నగర్, విద్యానగర్ బూత్ నెంబర్ 59 ఇన్చార్జ్ భావనాసి రాంప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యటిస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బూత్ ఇంచార్జ్ రాంప్రసాద్ ,యూనిట్ చంద్రపాల్,కేఎస్ నాగేంద్ర ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది ..

రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపాను.. అమరావతి రాజధాని, పోలవరం పనులు పూర్తి కావొస్తున్నాయని తెలిపాను..

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు అందజేయాలన్నదే సీఎంచంద్రబాబు లక్షమని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు, అన్న క్యాంటీన్లు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, తల్లికి వందనం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు



భరోసా ..ఇలా ఎన్నో పథకాలను కేవలం రెండేళ్ల కాలంలోనే అమలు చేశామని తెలిపాను. త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ,చేనేతలకు ఉచిత విద్యుత్ ఇప్పటికే అందిస్తున్నామని, వచ్చే నెల ఏడో తేదీ నుంచి నేతన్న సేవలో పథకం పేరుతో ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపాను. ఈ కార్యక్రమంలో భావనాసి రాంప్రసాద్,నాగేంద్ర , చంద్రపాల్ మరియు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కీసరలో అంజిరెడ్డి ఎన్ క్లేవ్ లో పట్టపగలు చోరీ...



**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసరలో అంజిరెడ్డి వెంచర్లో ప్లాట్ నెంబర్ -35 ఇంట్లో మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో దొంగలు చొరబడి బీరువాలో ఉన్న రెండు బంగారం రింగులు,(తులం) మరియు వెండి చెక్కుడు గుత్తులు, రూ. 5000 నగదు ఎత్తుకెళ్లారు. ఇంటి యజమాని పాముల లక్ష్మణ్ ఇతను కీసర గుట్ట ఆలయంలో అటెండర్ గా పనిచేస్తుంటాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గొర్రెంక రామకృష్ణ



**కందుకూర్ న్యూస్ (ఆగస్ట్ 21)జనసముద్రం**

కందుకూరు గేట్‌లోని టీవైఎమ్ ఫంక్షన్ హాల్‌లో రావుల ఆగయ్య మనవరాలి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ వివాహ వేడుకలకు గొర్రెంక రామకృష్ణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గద్దగూటి దర్శన్, ప్రభాకర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వివాహ వేడుకలో పాల్గొన్నారు

## వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు

**జన సముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 21: (కోహెడ ప్రసాదరావు)**

శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన వరలక్ష్మి వ్రత వేడుకలను శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.



శ్రావణ మాసంలోని రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకోవాలని సంప్రదాయం. ఈ కోవలో మహిళలు ఉదయాన్నే లేచి ఇంటి పనులు చక్కదిద్దుకొని గౌరీ దేవిని అత్యంత సుందరంగా అలంకరించుకొని వరలక్ష్మి వ్రతాన్ని నోముకున్నారు. ముత్తయిదువలు తమ సౌభాగ్యం కోసం అలాగే పుత్ర పవిత్ర అభివృద్ధి, ధన ధాన్య సమృద్ధి కై జరుపుకునే ఈ వరలక్ష్మి వ్రతాన్ని వైభవోపేతముగా నిర్వహించారు.పులిహోర, దద్దోజనం, గారెలు, తదితర పిండి వంటకాలతో పాటు, పాయసం వంటివి తయారుచేసి అమ్మవారికి నివేదన చేశారు. కొందరు వేదోకంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తే మరికొందరు యధాశక్తిగా అష్టోత్తర పారాయణాలతో పూజాదికాలు పూర్తి చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమం వెల్లి విరిసింది. పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం ముత్తైదువలను ఇంటికి పిలుచుకొని వాయనాలు, ప్రసాదాలతో సత్కరించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించే వరలక్ష్మి వేడుకలు ఘనంగాను వైభవంగాను జరిగాయి.

## వాహనదారులు ధ్రువ పత్రాలు కలిగి ఉండాలి : ఎస్సై సురేష్.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 21.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండల పరిధిలోని ఎడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ మార్గంలో వెళ్తున్న వాహనాలను నిలిపి రికార్డులను, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ



అక్రమ రవాణాను అరికట్టేందుకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు సహా దగ్గర ఉంచుకోవాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అతివేగంతో ప్రయాణం చేసే వాహనాలపై కఠిన చర్యలు ఉంటాయని, రవాణా శాఖ నిబంధనలను అనుసరించి సురక్షితమైన ప్రయాణాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు కొనసాగించాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల రాజకీయ సాధికారతకు కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**•ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**నరసాపురం ఆగస్టు 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



గ్రామీణ ప్రాంతాల్లో 34% మరియు పట్టణ ప్రాంతాల్లో 33.33 % బీసీ రిజర్వేషన్ దిశగా ముందడుగు అభినందనీయం నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నరసాపురం: రాష్ట్రంలోని బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించి, వారికి పాలనలో సముచిత భాగస్వామ్యం కల్పించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 34% పట్టణ ప్రాంతాల్లో 33.33% బీసీ రిజర్వేషన్ దిశగా తీసుకుంటున్న చర్యలు చారిత్రాత్మకమని నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని కేవలం ఎన్నికల హామీగా వదిలిపెట్టకుండా, దానిని ఆచరణలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలకు 24 శాతం రిజర్వేషన్ సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దాదాపు 1,600 మంది బీసీ నాయకులు స్థానిక సంస్థల్లో పదవులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, మరికొందరు బీసీ నాయకులకు పదవులు దక్కకుండా అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి జరిగిన ఈ నష్టాన్ని సరిదిద్దుతూ, వారికి మరింత విస్తృతమైన రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం బీసీ సమాజానికి ఒక కొత్త రాజకీయ భరోసాను కల్పిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 29 శాతం రిజర్వేషన్ అమలులో ఉన్న నేపథ్యంలో, స్థానిక సంస్థల్లో కూడా బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని సముచితంగా పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ , జడ్పీటిసి వంటి పదవులతో పాటు పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ వంటి పదవుల్లో కూడా బీసీలకు గ్రామీణ ప్రాంతాల్లో 34% పట్టణ ప్రాంతాల్లో 33.33% రిజర్వేషన్ కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బీసీ రాజకీయ సాధికారతకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. “34% మరియు 33.33% బీసీ రాజకీయ రిజర్వేషన్ అంటే కేవలం కొన్ని పదవులు కేటాయించడం కాదు. బీసీలకు పాలనలో భాగస్వామ్యం కల్పించడం, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త నాయకత్వాన్ని తయారు చేయడం. స్థానిక సంస్థల్లో ప్రజల సమస్యలపై పనిచేసే బీసీ నాయకులే భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ఉన్నత పదవుల్లో ప్రజలకు సేవ చేసే నాయకులుగా ఎదుగుతారు” అని బొమ్మిడి నాయకర్ అన్నారు.

ప్రత్యేకంగా బీసీ మహిళలకు కూడా రాజకీయంగా ఎదిగే అవకాశాలు పెరగడం ఈ నిర్ణయంలో మరో ముఖ్యమైన అంశమని ఆయన అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు అధిక ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా నాయకత్వంతో పాటు కొత్త తరం బీసీ నాయకత్వం కూడా బలపడుతుందని తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో బీసీ సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారు వ్యవసాయం, మత్స్యరంగం, చేతివృత్తులు, చిన్న వ్యాపారాలు, వివిధ వృత్తుల ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వారు అందిస్తున్న సేవలకు అనుగుణంగా రాజకీయంగా కూడా వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అన్నారు.

“బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం బీసీల రాజకీయ భవిష్యత్తుకు ఎంతో కీలకం. గతంలో బీసీలకు జరిగిన రాజకీయ నష్టాన్ని పూడ్చుతూ, భవిష్యత్తులో మరింత విస్తృతమైన రాజకీయ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం. బీసీలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి నరసాపురం నియోజకవర్గం తరఫున నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను” అని బొమ్మిడి నాయకర్ అన్నారు. బీసీల రాజకీయ సాధికారతను మరింత బలోపేతం చేసేలా గ్రామీణ ప్రాంతాల్లో 34% మరియు పట్టణ ప్రాంతాల్లో 33.33% రిజర్వేషన్‌కు సంబంధించిన ప్రక్రియను అన్ని రాజ్యాంగ, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# నేటితో ముగియనున్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 21;**



మాచర్ల మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి అకడమిక్ ఇన్‌స్ట్రక్చర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం (నేడు) చివరి రోజు అని మండల విద్యాశాఖ అధికారులు కె. కోటేశ్వరరావు, ఏ. సురేష్ తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ అమరావతి ఉత్తర్వులు, పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 2026 సెప్టెంబర్ 1 నుంచి 2027 ఏప్రిల్ 30 వరకు ఎనిమిది నెలల కాలానికి మొత్తం 10 అకడమిక్ ఇన్‌స్ట్రక్చర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వీటిలో 8 స్కూల్ అసిస్టెంట్ (ఎస్ ఏ), 2 సెకండ్ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులు ఉన్నాయని వివరించారు.

స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో తాళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ (పిఎస్), ఎస్ ఏ (సోషల్ స్టడీస్) ఒక్కొక్కటి, కొప్పునూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ (పిఎస్), ఎస్ ఏ (ఎస్ ఎస్) ఒక్కొక్కటి, విజయపురి సౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ాూా (బిఎస్), ఎస్ (హిందీ), ఎస్ (సోషల్) మూడు, మాచర్ల జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ (హిందీ) ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అలాగే గన్నవరం ఎంపీపీ స్కూల్‌లో ఒక ఎస్జీటీ, నాగులవరం ఎంపీపీ స్కూల్‌లో ఒక ఎస్జీటీ పోస్టు ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు నేడు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. గడువు అనంతరం వచ్చే దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు.ఎంపికైన స్కూల్ అసిస్టెంట్లకు నెలకు రూ.12,500, ఎస్‌జీటీ అభ్యర్థులకు నెలకు రూ.10,000 చొప్పున గౌరవ వేతనం చెల్లించనున్నట్లు అధికారులు తెలిపారు. అర్హతలు, ఎంపిక విధానం, దరఖాస్తుకు సంబంధించిన ఇతర వివరాలను మాచర్ల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## జగిత్యాల జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు మరియు ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎల్ . రమణ వినతి

**పత్రం సమర్పించారు..**

**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా ఆగస్టు 21**






ఈ సందర్భంగా ఎల్ రమణ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన ఎందరో పేదలు సొంతింటి కలను నెరవేర్చుకోలేకపోయారని రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవారికి ఉండడానికి ఇల్లు ఉండాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు..అందులో భాగంగా జగిత్యాల పట్టణానికి సంబంధించి రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా 4520 ఇండ్ల నిర్మాణం చేశారు...ఆ తర్వాత జరిగిన పరిణామాలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులపై మరియు నివాసితులపై పూర్తిగా శీతకన్ను వేసింది..200 ఎకరాలలో విస్తరించి ఉన్న ఆ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి అక్కడ నెలకొంది..4520 ఇండ్లలో నివాసం ఉంటున్న వారి కోసం కనీసం ఒక ప్రాథమిక ఆసుపత్రి, ఒక పాఠశాల, వీధిలైట్లు కానీ, మరియు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఊరి చివర కాలనీ ఉన్నందువలన అది మందు బాబులకు అడ్డగా మారిందని ని పోలీసులు పర్యవేక్షించినట్లయితే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగే ఆస్కారం ఉండదు..కావున వెంటనే కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి మౌలిక వసతులు కల్పించాలి అని ఆయన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు

## శ్రావణ మాసం శ్రీ వరలక్ష్మి వ్రతం నవమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా: ఆగస్టు 21**





పంచామృత అభిషేకం గాజుల అలంకరణ అమ్మ వారికి ముడుపు సమర్పణ

శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు పంచామృత అభిషేకం

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం శ్రీ వరలక్ష్మి వ్రతం లిశుక్రవారం నవమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, పాలభిషేకం లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసం సందర్భం గా కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు యివ్వడం జరిగినది. అలాగే అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు

ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహయ కార్యదర్శి భారతాల సాగర్- గీత, మహిళా సభ్యులు వడ్ల గట్ట స్వాతి, అంజలి, కావ్య, ప్రసన్న, రజిత, పుష్పలత, లక్ష్మి, యశోద, జ్యోతి, ఉషారాణి, సన్నిహిత,
అర్చకులు శ్రీహరి
తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద ఆశ్రమంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



**దొనకొండ ఆగస్టు 21 జన సముద్రం :** మండల కేంద్రంలో నీ విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని దొనకొండ శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ గోవిందమాంబ శ్రీ వరలక్ష్మి దేవిగ దర్శనం ఇచ్చారు పురోహితులు పవన్ కుమార్ శర్మ ఉదయం 10:00 నుండి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు చేసి మహన్యాస పూర్వక గణపతి పూజ శ్రీ వరలక్ష్మి అష్టోత్తర కుంకుమ పూజలు లలిత సహస్ర నా మార్చనలు శ్రీ వరలక్ష్మి వ్రత కథలు తెలియజేశారు తదనంతరం మహా నైవేద్యం సమర్పించి పంచ హారతులు మహిళలచే సామూహిక హారతులు ఇచ్చి ఒకరికొకరు వాయినాలు ఇచిపుచ్చుకున్నారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన శ్రీ భైరవానంద స్వామి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించారు

## మా కుమారుడు చనిపోతే ఉండడానికి ఇల్లు లేక స్మశాన వాటికలో ఉన్నాంలి....

**•ఒక మహిళ ఆవేదన..**

**జన సముద్రం జగిత్యాల జిల్లా ఆగస్టు 21**



గత 25 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటున్నాము.. 20 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేశాము...అది సాకుగా చూపి మాకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం లేదు..పోనీ అప్పు సొప్పు చేసి ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామంటే దాన్ని పూర్తిగా కులగొట్టారు..
అక్కడ ఇల్లు నిర్మించారు..ఈ విషయంపై తాసిల్దార్ కార్యాలయంలో మరియు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినాము..అయినా కానీ మా పేరు లిస్టులో లేదు..గత ఏడాది అనారోగ్యంతో మా కుమారుడు చనిపోతే ఉండడానికి వసతి లేక 2 నెలల గర్భవతి అయిన మా కూతురి తో కలిసి స్మశాన వాటికలో ఉండాల్సి వచ్చింది..

## పేదలకు ఉచిత వైద్యం.. మంత్రి నారాయణ ఆశయం

**•నెల్లూరు రూరల్‌లో జోరుగా ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలు**

**•నేత్ర జ్యోతితో వెలుగుల,11,700 మందికి ఉచిత కంటి పరీక్షలు**

**నెల్లూరు, ఆగస్టు 21, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



పేదలందరికీ ఉచిత వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ,నారాయణ నేత్ర జ్యోతి, నారాయణ దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాలు నెల్లూరులో విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డిలతో ప్రత్యేకంగా సమన్వయం చేసుకుని, రూరల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు.ఇందులో భాగంగానే ఈరోజు గురువారం క్రాంతి నగర్‌లో భారీ ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, ఆప్తాల్మాలజీ విభాగాధిపతి డాక్టర్ సుధా, డెంటల్ విభాగాధిపతి డాక్టర్ రఫీ పాల్గొని, ఇప్పటివరకు 11,700 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు చేసి, 6,800 మందికి పైగా కళ్లద్దాలను పంపిణీ చేశామని తెలిపారు. అవసరమైన వారికి నారాయణ హాస్పిటల్‌లో పూర్తి ఉచితంగా శస్త్రచికిత్సలు, అధునాతన వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం శేఖర్ రెడ్డి,జలదంకి సుధాకర్,విష్ణుప్రియ,శ్రీనాద్,వడ్లమూడి రమేష్ చౌదరి,మిద్దె శ్రీనద్
శ్రీను,కత్తి సురేష్, విజయ్
కిరణ్, కార్తీక్, పిల్లారి శ్రీనివాసులు, జయ, హరి,విల్సన్, అనిల్, వెంక,కార్తీక్, శ్రీనివాసులు
సుధావల్లి తదితరులు పాల్గొన్నారు

## అధ్యక్షా,డయాలసిస్ రోగుల సేవలకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**•ఎమ్మెల్యే డా,, నెలవల విజయశ్రీ**



**నెల్లూరు, ఆగస్టు 21, జన సముద్రం జిల్లా ప్రతిని ధి.**

అధ్యక్షా, మన కూటమి ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి ఇ ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్లతో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అనేక సేవలు అందిస్తున్నామని అమరావతి రాజధాని లో జరిగిన శాసనసభ సమావేశంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల.విజయ శ్రీ ప్రజల సమస్యలపై గళం వినిపించారు. ఆమెకు అవకాశం ఇచ్చిన జీరో అవర్లో ప్రధాన అంశంగా ప్రజల ఆరోగ్యం పై వివరించారు. అధ్యక్ష సూళ్లూరుపేట నియోజకవర్గంలో అత్యధికంగా 180 మంది డయాలసిస్ రోగులు సుదూర ప్రాంతాలైన నెల్లూరు, తిరుపతి, చెన్నై పట్టణాలకు ప్రయాణించలేక అనేక సమస్యలకు గురవుతున్నారని అన్నారు. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకుని సులూరుపేట పట్టణంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయగలరని ఆరోగ్యం శాఖ మంత్రి దృష్టికి తెస్తున్నామని తెలిపారు. పులికాట్ తీర ప్రాంత ప్రజలతోపాటు, పరిశ్రమలు ఉన్న గ్రామాల ప్రాంతాల్లోని మరికొందరు కిడ్నీ వ్యాధిగ్రస్తులుగా మారుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎందరో యుక్త వయస్సు ఉన్న వారుకూడా కార్డిక్ అరెస్టు అను గుండె సంబంధ వ్యాధితో ఆకస్మికంగా మరణిస్తున్నారని, వాటిపై అవగాహన కలిగించి ప్రాథమిక చికిత్సగా సి పి ఆర్ చేసే విధానాలను అవగాహన రూపంలో గ్రామీణ ప్రజలకు తెలియపరచాలని కోరారు. మన ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు వైద్యం అందిస్తూ, సీఎంఆర్ఎఫ్ పథకం నుండి ఆసుపత్రి ఖర్చులను ఆర్థికపరంగా ఆదుకుంటున్నామని తెలియజేశారు.

# కోదండ రామాలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు.




**భీమవరం ఆగష్టు 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

భీమవరం మండలం చినఅమిరం గ్రామం కొత్తపేటలో శుక్రవారం జరిగిన శ్రీ కోదండ రామాలయ పునః నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమాలను చేపట్టారు. చిన అమిరం కొత్తపేట శ్రీరామాలయం పునః నిర్మాణానికి భక్తులు దాతల సహకారంతోపాటు శ్రీవాణి ట్రస్టు నిధులు వినియోగిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవాణి ట్రస్ట్ నిధులు మంజూరు చేస్తుందన్నారు. త్వరలోనే శ్రీరామాలయం పునః నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో బుద్దరాజు శ్రీనివాస రాజు, కోళ్ల నాగేశ్వరరావు, కమిటి అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు భోగి శ్రీనివాస్, దేవర అప్పారావు, భోగి రామారావు, బోగి సురేష్, బొంతల శ్రీను కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు భక్తులు, గ్రామస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ది గోదావరి స్టోరీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు .





**భీమవరం ఆగష్టు 21 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

భీమవరం జెపి రోడ్డులోని ఎస్ఆర్ కేఆర్ కళాశాల దగ్గర నాగరాజు మాల్లో ది గోదావరి స్టోరీస్ నూతన రెస్టారెంట్ ను శుక్రవారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరం పట్టణం రోజురోజుకీ అభివృద్ధి చెందుతుందని, ది గోదావరి స్టోరీస్ లాంటి రెస్టారెంట్ల ఆవశ్యకత ఉందన్నారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో భాగంగా వారంలో ఒక్కసారైనా కుటుంబంతో కలిసి రెస్టారెంట్ కువస్తారనివారినిదృష్టిలోఉంచుకొనిమెరుగైనసేవలుకల్పించాలనా న్నరు.రెస్టారెంట్నిర్వాహకులు గొట్టుముక్కల జోగి, చెరుకుపల్లి సిద్ధార్థ్, వేగేశ్న ఆదిత్య, కోట్ల రమేష్, బంగారు దిరేంద్ర, భూపతిరాజుకనకరాజు,మాట్లాడుతూప్రజలకుఅనుకూలంగారుచి కరమైనఐటమ్స్ అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో ఈ నెల 26 నుండి పవిత్రోత్సవాలు.

## 4 రోజుల పాటు ఆర్జిత సేవలు, నిత్య కళ్యాణాలు రద్దు: ఈవో త్రినాథరావు.



**ఆగస్టు 26 నుండి 29 వరకు పవిత్రోత్సవాలు**
**- ఈవో వి త్రినాథరావు.**



**ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారు.**


**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 26 నుండి 29 వరకు పవిత్రోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి వి.త్రినాధరావు తెలిపారు.ఈ ఉత్సవాలు ఆగమ శాస్త్రోక్తంగా జరగనున్నాయని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.పవిత్రోత్సవాల కారణంగా ఆగస్టు 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు శ్రీ స్వామి వారికి జరిగే నిత్యార్జిత కళ్యాణాలు మరియు ఇతర ఆర్జిత సేవలు పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఈవో వెల్లడించారు.కాబట్టి భక్తులు, స్వామి వారి ఆర్జిత సేవలను బుక్ చేసుకున్న భక్తులు ఈ విషయాన్ని గమనించాలని, ఆలయ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# శాకాంబరి అలంకరణలో శ్రీ కుంకుళ్ళమ్మ దర్శనం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని చండీ హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని అమ్మవారు భక్తులకు శాకాంబరి దేవి అలంకారంలో దివ్య దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని రకరకాల తాజా కూరగాయలు, పండ్లు, అలాగే డ్రై ఫ్రూట్స్‌తో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రకృతి ప్రసాదించిన పంటలన్నీ అమ్మవారికి సమర్పిస్తూ చేసిన ఈ విశేష అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి అలంకరణతో పాటు ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేక పూలుతో తీర్చిదిద్దడంతో పరిసరాలు పూర్తిగా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి.ఉదయం నుంచే



స్థానికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, క్యూ లైన్లలో బారులు తీరి శాకాంబరి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసి, దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

# వైభవంగా శ్రావణ శుక్రవార పూజలు..



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.21.**

మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం శ్రీ అమ్మవారి కి పంచామత అభిషేకములు అనతరం సహస్రనామ కుంకుమార్చనలు సాయత్రం శ్రీ అమ్మవారికి పంచహారతులు, నక్షత్ర హారతి, పంచదీప హారతి, సింహ హారతి, నాగ హారతి, కుంభ హారతి, కర్పూర హారతి నిర్వహించబడినది. అలాగే శ్రీ అమ్మవారి దేవస్థానంలో అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలు విజయవాడ వాస్తవ్యులు తాటిపిసాయి నిరంజన్, వినీల దంపతులు, కుమార్తె సితారచే అన్నప్రసదం వితరణ నిర్వహించబడినది. దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డోకిపర్రు శ్రీ వేంకటేశ్వరుని సన్నిధికి వెల్లువెత్తుతున్న సెలబ్రెటీలు...

## రాజకీయ, సినీ, పారిశ్రామిక, వ్యాపార, విద్య, వైద్య రంగాల భక్తులు వెంకన్న చెంతకే...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.ఆగస్టు.21.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర దేవస్థానానికి ఎన్నో రంగాలకు చెందిన ప్రముఖులు వెల్లువెత్తుతున్నారు. స్వామి సన్నిధికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కుబడుల్ని తీర్చుకుంటున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేతలు,దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి కళ్లతిప్పకోనంతగాఎన్నోవ్యయప్రయాసలకోర్చిరూపొందింపజేశారు.స్వామి వారిపై వారికుటుంబానికి ఎంత భక్తిభావమో ఈ దేవస్థానాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించి చాటుకుంటున్నారు. గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం దశావతారాలతో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణం చేయటంతో సినీ హీరో చిరంజీవి, సీఎం చంద్రబాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, శాస్త్రవేత్తలు, మాజీ మంత్రులు రఘు వీరారెడ్డి, కొడాలి నాని, సినీ హీరో వెంకటేష్, సినీ డైరెక్టర్ రాఘవేంద్రరావు, వైఎస్సార్ రాష్ట్ర నాయకులు వై.వి.సుబ్బారెడ్డి, సినీ హీరో విశాల్ ఒకరేమిటి విద్య, వైద్య, వ్యవసాయ, వ్యాపార, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, సినీ, రాజకీయ,



పారిశ్రామిక రంగాలకు చెందిన ప్రముఖులంతా వెంకన్న చెంతకు విచ్చేసి ఆయన్ను దర్శించుకుని తమ కోర్కెలను కోరుకుంటున్నారు. ఆ కోరికలు తీరాక...తమతమమొక్కుబడులనుచెల్లించుకుంటున్నారు.

**గోదాదేవి కల్యాణంలో మెగాస్టార్ దంపతులు...**

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీనివాస గోదాదేవి మెయిల్ అధినేత కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులతో పాటు సినీ హీరో చిరంజీవి, సురేఖ దంపతులు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పీటలపై కూర్చొన్నారు. అనంతరంఆలయ నూతన సంవత్సర క్యాలెండర్లను చిరంజీవి చేతుల మీదుగా ప్రారంభించారు.

**వెంకన్నను దర్శించుకున్న హీరో విశాల్...**

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలుగు, తమిళ సినీ హీరో విశాల్ దర్శించుకున్నారు. తాను ఎంతో కాలం నుంచి డోకిపర్రు మహాక్షేత్రాన్ని సందర్శించాలని అనుకుంటున్నాని హీరో విశాల్ చెప్పారు. ఇప్పటికి తనకోరిక నెరవేరిందన్నారు. ఆయన్ను ఈ సందర్భంగా వేద పండితులు సన్మానించి స్వామివారికి ప్రత్యేక పూజలు ఒనరించి ఆశీర్వదించారు. విశాల్‌కు మెయిల్ అధినేత కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు నూతన వస్త్రాలు, లడ్డూ, ప్రసాదాల్ని అందజేశారు. అనంతరం విశాల్ చేతుల మీదుగా స్వామివారి క్యాలెండర్లను ఆవిష్కరించజేశారు.

**శ్రీవేంకటేశ్వరునిసేవలోప్రపంచసుందరీమణులు...**

శ్రీ వేంకటేశ్వరునికి ప్రపంచ సుందరీమణులు సేవలు చేశారు. మిస్ వరల్డ్ గ్లోబల్ అంబసిడర్ సుధారెడ్డి ఆహ్వానం మేరకు మిస్ వరల్డ్ ఓపెల్ సుచాత చౌంగ్‌శ్రీతో పాటు మిస్ ఆసియా కృష్ణ గ్రవిడెస్ తెలుగు సాంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని భక్తులను ఆకట్టుకున్నారు. స్వామివారి ఊంజల్ సేవలో స్వామివారికి ఆ సుందరీమణులు తమ సేవలను చేశారు. తొలుత వారికి దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికి దేవస్థానంలో దుశ్శాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందించారు.


# డోకిపర్రులో దేదీప్యమానంగా లక్ష్మీదేవికి విశేష పూజలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.21.**

శ్రావణ మాసం రెండో శుక్రవారం పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో దేదీప్యమానంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ తదితర విశేష పూజలను శాస్త్రోక్తంగా భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఉదయం ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి పంచామతాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు తదితర ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక అర్చనలు, నైవేద్యాలు సమర్పించారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం కావడంతో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక



కుంకుమ పూజ అభిషేకాలు పంచామతాలతో నిర్వహించారు. కుంకుమ పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణ మాసంలో భాగంగా నాలుగో శుక్రవారం సెప్టెంబర్ 4వ తేదీన మహాక్షేత్రంలో వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ

భాస్కరమ్మ తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వరుని భక్తులకు ఏర్పాట్లు..

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.21.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం విస్తతంగా ఏర్పాట్లు చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిసేకాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే



వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంచినీటితో పాటు అన్నసమారాధన



ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

# ప్రజల కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు:

## తిమ్మాపురం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం నుండి వీరిశెట్టిగూడెం అడ్డరోడ్డు వరకు దశాబ్దాల కాలంగా అధ్వానంగా మారిన రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సుమారు 7 కిలోమీటర్ల మేర పూర్తిగా ధ్వంసమై ప్రజలు పడుతున్న ఇబ్బందిని ప్రత్యక్షంగా పరిశీలించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చొరవ తీసుకుని, సీసీ మరియు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 3 కోట్ల 50 లక్షల ప్రత్యేక నిధులను మంజూరు చేయించారు.శుక్రవారం తిమ్మాపురం గ్రామంలో ఘనంగా భూమిపూజ నిర్వహించి ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోపాలపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా ప్రయాణానికి



**భూమి పూజ చేస్తున్న నాయకులు.**

నానా ఇబ్బందులు పడ్డ తమ ప్రాంత ప్రజల కల నెరవేర్చినందుకు ద్వారకాతిరుమల మండలం తరపున ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మాజీ ఎంపీటీసీలు ఘంటా చంద్రశేఖర్, పెండ్లి నాగరాజు, కూచింపూడి శ్రీను, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, క్లస్టర్ ఇంచార్జి పాకలపాటి మధు, గ్రామ పార్టీ నాయకులు కానుమిల్లి విష్ణు, మల్లాది రాము, యాలబాకు రాంబాబు, గరిమెళ్ళ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ యువ కార్యకర్తకు ఘన నివాళి.



**కుందుర్పి,ఆగస్టు 21,జనసముద్రం న్యూస్:**
మండల పరిధిలోని మహంతపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త కురుబ సోమశేఖర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. కుందుర్పి తహసీల్దార్ కార్యాలయం సమీపంలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమశేఖర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గురువారం మహంతపురం గ్రామానికి వెళ్లారు.
స్థానిక మండల, గ్రామ స్థాయి టీడీపీ నాయకులతో కలిసి సోమశేఖర్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.
ఈ సందర్భంగా ధర్మతేజ మాట్లాడుతూ, సోమశేఖర్ అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీతో పాటు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కురుబ సోమశేఖర్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# కండ్లకుంటలో రూరల్ సిఐ మాచర్ల వేణు ఆధ్వర్యంలో జరిగిన కార్డన్ సెర్చ్.





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, ఆగస్టు 21;**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాచర్ల రూరల్ సీఐ వేణు ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో 29 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రెండు గొడ్డళ్లు, ఒక గడ్డపలుగు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సోదాల్లో వెల్దుర్తి ఎస్సై సత్యనారాయణ, మాచర్ల రూరల్ ఎస్సై వెంకట్రావు, కారంపూడి ఎస్సై వాసుతో పాటు 30 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ వేణు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేస్తామని, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.
వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా ప్రభావంతో యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డ్రగ్స్ విక్రయించినా, వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
గ్రామంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసుల నిఘా, ముందస్తు భద్రతా చర్యలు కొనసాగుతాయని సీఐ వేణు తెలిపారు.

# ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన బీసీ నాయకులు.









**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, ఆగస్టు 21;**
మన బీసీలకు 34% శాతం రిజర్వేషన్ కల్పించి.. గవర్నర్ కోటాలో...మన వడ్డెర బిడ్డ దళవాయి రమాదేవి కి ఎమ్మెల్సీ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, యువనేత, విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి, బీసీ సంక్షేమ సారధి ఎస్.సవితమ్మ కి, పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయులు కి, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, బీసీల సంక్షేమం కొరకు ఇంతగా అహర్నిశలు శ్రమిస్తున్న బీసీ మంత్రులను సన్మానించి & కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి.. పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు, పల్నాడు జిల్లా కోశాధికారి తిరుమల కొండ నరసింహారావు, కొమెర లక్ష్మయ్య, కొమెర బాలరాజు, వల్లెపు బాబు, వల్లెపు అంకమ్మ, వల్లెపు నాగేశ్వరరావు, కొమెర నాగ లక్ష్మి, కొమెర చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో ఆయన ప్రస్థానం ప్రత్యేకం..

- 35 సంవత్సరాల నుండి జర్నలిస్టుగా కొనసాగుతున్న ముళ్ళపూడి శివ నాగేశ్వరరావు
- ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడ్డ యూనియన్ నాయకుడు
- యూనియన్ లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక పదవులు చేపట్టిన ఎమ్మెస్ నాగేశ్వరరావు



ఎమ్మెస్ నాగేశ్వరరావు ప్రముఖ జర్నలిస్ట్.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 21;**
జర్నలిజంలో ఆయన ప్రస్థానం ఓ ప్రత్యేకమైనది. సమసమాజ నిర్మాణంపై ఆయనకున్న ఆసక్తిని జర్నలిజం ద్వారా నిరూపించుకోవాలనే తపనతో 1991లో నాగార్జునసాగర్ నుండి ప్రజాశక్తి దినపత్రిక ద్వారా ప్రారంభించిన ఆయన జీవన ప్రయాణం జర్నలిజంలో 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను ప్రజలు అభినందిస్తున్నారు.ముళ్ళపూడి శివ నాగేశ్వరరావు జర్నలిజంలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకొని ఆయన 35 సంవత్సరాల అనుభవంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడ్డ నాయకుడు. అంతేకాకుండా యూనియన్ లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక పదవులను అలంకరించి ఆయన చేపట్టిన పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి. 2008 నుండి ఇప్పటివరకు సుధీర్ఘ కాలంగా సాక్షి దినపత్రికలో కొనసాగుతుండడం అభినందనీయం. జర్నలిజంలో ఆయన రాసిన వార్తల వలన ఆయన పై పడిన పోలీసు కేసులను సైతం లెక్కచేయక ధైర్యంగా ఎదుర్కొన్నారు. నాగేశ్వరరావు రాసిన వార్తల వలన కొందరికి మంచి రాజకీయ భవిష్యత్తు లభించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా అనేకమంది కొత్త తరం యువకులను జర్నలిస్టులుగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అనడంలో ఎటువంటి సందేహము లేదు. జర్నలిజంలో మరియు యూనియన్లో మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాం.

# .గుంజవరంలో రూ.50 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం.శ్రీనివాసులు, ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్,**
ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం , ప్రగడపల్లి పంచాయతీ పరిధిలోని గుంజవరం గ్రామంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు పోలవరం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ బోరగం శ్రీనివాసులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు.గ్రామంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక





వసతులు అందించేందుకు ప్రభుత్వం కృగ్రామంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంగిన వెంకట రమణ (కొండ) మాజీ జెడ్పీటీసీ కుంజం సుభాషిణి, మాజీ ఎంపీటీసీ వెంకటాచలం, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ కలుం బాపిరాజు,ఆకుల రాజా, నల్లా రాంబాబు,కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# దశ మహా విద్య సాధన చాలా గొప్పది -విరజానంద స్వామి.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 21:**
దశమహావిద్య సాధన చాలా గొప్ప దని బ్రహ్మంగారి మఠంఆచాలానందఆశ్రమఅధిపతివిరజానందస్వామి అన్నారు,.కడప నగరం చలమారెడ్డిపల్లి లోని భువనేశ్వరి మాత దేవాలయ పునరనిర్మాణ, దేవాలయ శిఖర కలశ ఏర్పాటు కార్యక్రమంలో విరజానంద స్వామి గురువు గొప్పతనాన్ని ధార్మిక విషయాలు చెప్పారు. శుక్రవారం జరిగినసమావేశంలో ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ గురు పరంపర గురించి వివరించారు. సాధనా సంపత్తి తో ఏశక్తినైనా సాధించవచ్చని, మంచి వాతావరణం లో ఉన్న ఈ దేవాలయములో ప్రశాంతత ఉందన్నారు. మృత్యుంజయేశ్వర సర్వ మంగళదేవి పీఠం అధ్యక్షులు రామకృష్ణ నేటి వ్యవస్థలో భక్తి తత్త్వం పెంపుదల తదితరాల గురించి వివరించారు. భువనేశ్వరి దేవాలయ నిర్వాహకులు నాగేంద్ర







మహోదర దశమహా విద్యా విధానము గురించి చక్కగావివరించారు. దేవాలయములోని అమ్మవారికి విరాజానంద స్వామి మరియు శంకర్ లచే అభిషేకాలు చేయించారు. మొదట వీరికి సాంప్రదాయపద్ధతిలోపూర్ణకుంభంతోస్వాగతంపలిక ారు.కార్యక్రమములోపౌరసరఫరాలశాఖరాష్ట్రడైరెక్టర్ వేమూరివెంకటరామిరెడ్డి,హిదూధర్మం టెంపుల్స్ ప్రేయర్ సొసైటీ వ్యవస్థాపకులు జాతీయ ఉపాధ్యక్షులు సోము కళనాథ రెడ్డి భారతీయ హిందూఐక్యవేదికఅధ్యక్షులుకల్లూరివిజయానందరెడ్డి , భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనాథరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, న్యాయవాది భారవి, దేవాలయ వ్యవస్థ లక్ష్మీకళ తదితరులు పాల్గొన్నారు. చివర అతిధులను దేవస్థానం ఘనంగా సన్మానించింది

# భక్తులకు భక్తి పారవశ్యం,పాదచారులకు ద్విచక్రవాహనదారులకు ప్రాణ సంకటం

## ఇదొక ట్రాఫిక్ అరాచకం

**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం,**
జ్ఞానపురం ఎర్నిమాంబ దేవలయం ప్రతి ఆదివారం మంగళ వారం భక్తులతో కిట కిట లాడుతూ వుంటాదనీ దీని ఫలితంగా ఆలయం వైపున ఉన్న రహదారిలో భక్తులు ఎర్నిమాంబ దర్శనం కోసం వేచివుంటరనీ దీని ఫలితంగా ఆలయం వైపు చివరి రోడ్డు పై రాకపోకలు సాగించాడా నికి వీలు లేకుండ ఉందని మధ్యలో ఉన్న మైన్ రోడ్డు(సెంటర్ రోడ్డు)పై పాద చారులు ద్విచక్ర వాహనదారులు రాపోకలు సాగించడానీకి ఆ రోడ్డు పై కూడా వీలు లేకుండాఉందనిపలువురుపాదచారులుద్విచక్రవాహనదారులుచెబుతున్నారు,,ఆలయునకు వొచ్చే



భక్తులు తమ యొక్క వాహనాలను మధ్యలో ఉన్న మైన్ రోడ్డు పై పార్కింగ్ చేయడం వలన తాము ఇక్కడి రోడ్డుపై ప్రయాణం చేయడం చాలా కష్టంగా ఉందని వెనక నుంచి ముందు నుంచి వొచ్చే భారీ వాహనాలభారీనుంచి తప్పించుకోలేక పోతున్నామని చెబుతున్నారు,,దీని ఫలితంగా ఈ రహదారి పై ప్రమాదాలుసంభవిస్తున్నాయిఅనిచెబుతున్నారు,గత ం లో ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో రమేష్ అనే వ్యక్తి మరణించడం జరిగిందని చెబుతున్నారు,, ఈ ఆలయానికి కొద్ది దూరంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఉందని కానీ ఏ ఒక్క పోలీసు ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ నీ కంట్రోల్ చేయడం లేదని ఇప్పటికైన సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసువాలనీ ఇటు వైపుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు చెబుతున్నారు,,

# శ్రీ అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..!





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 21**
మండలం కేంద్రంలో కొలువుదీరిన శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో శ్రావణ మాసం పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న అమ్మవారి కొలుపులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం పూజా కార్యక్రమాల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు కట్టిన కుంకుమ బండ్లను ప్రారంభించి, పురవీధుల్లో కుంకుమ బండి టాక్టర్ ను నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రజల ఆరాధ్యదైవం అంకాలమ్మ తల్లి చల్లని దయ అందరిపై ఉండి, పాడి పంటలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, పార్టీ మండల అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, బాలకృష్ణ, మస్తాన్ జానీ, పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు, తంగిరెడ్డి బాలకృష్ణ, హరి తదతరులు పాల్గొన్నారు.

# డోలి మోసుకెళ్లాల్సిన విధానం మారేది ఎప్పుడు పొర్లుబందకు రహదారినిర్మాణం ఎప్పుడు?

**జిల్లాఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 21**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ పరిధిలోని పొర్లుబంద గ్రామస్తులు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా గ్రామానికి చెందిన మర్రి నందినికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో 108 వాహనం కొండసంత వరకు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొంది.దీంతో గ్రామస్తులు గర్భిణీ నందినిని సుమారు మూడు కిలోమీటర్లు డోలిలో






మోసుకుంటూ కొండసంత వరకు తీసుకెళ్లి, అక్కడి నుంచి 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా గ్రామస్తులు ఇలాంటి అవస్థలు పడాల్సి వస్తుండటంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ పొర్లుబంద గ్రామానికి రహదారి మంజూరైందని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే అత్యవసర వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడి తమ కష్టాలు తీరుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వివాహ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు.



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 21;**
కారంపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు సాగినబోయిన నాగరాజు కుమారుడు వివాహ కార్యక్రమం లో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించారు.

# ఉత్తమ వైద్యాధికారి అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ శ్రీనివాస్ కు ఘన సన్మానం




**(జన సముద్రం నాయక్ రాజుపాలెం)**
మండలం కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ ఆర్ శ్రీనివాస పల్నాడు జిల్లా ఉత్తమ ఆయుష్ వైద్యాధికారనాదెండ్ల మనోహర్ మంత్రివర్యులు. శ్రీ కృష్ణ దేవరాయలు గౌరవ పార్లమెంట్ సభ్యులు మరియు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొంది జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు అందుకున్న సందర్భంగా పల్నాడు జిల్లాలోని వైద్య సిబ్బంది గ్రామస్తులు డాక్టర్ ఆర్ శ్రీనివాసును ఎస్ లక్ష్మీనారాయణ జి బాబు కోటేశ్వరమ్మ వెంకటరమణ బాల్ రెడ్డి సిరా రెడ్డి శ్రీనివాసరెడ్డి పత్రికా మిత్రులు జి శంకర్రావు గ్రామస్తులు కలిసి ఘనంగా సన్మానించారు సన్మాన గ్రహీత డాక్టర్ ఆర్ శ్రీనివాస మాట్లాడుతూ నాకు అవార్డు రావడానికి గౌరవనీయులు పెద్దలు రోణంకి గోపాలకృష్ణ ఆయుష్ డైరెక్టర్ మరియు ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ ఎం శేఖర్ రాజు మరియు నాతోటి మిత్ర డాక్టర్ల బృందము మరియు సిబ్బందికి పత్రికా విలేకరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరచారు


# ఘనంగా శ్రీ సిద్ధిలక్ష్మి గణపతి స్వామి వారి 36వ వార్షికోత్సవం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 21/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండలంలోని ముగ్గుళ్ళ గ్రామంలోని శ్రీ సిద్ధి లక్ష్మీ గణపతి స్వామి వారి 36వ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మండి సత్యనారాయణ, దీప్తి దంపతులచే స్వామివారికి పంచామృతాభిషేక కార్యక్రమం శాస్త్రోక్తంగా ఆరాధ్యుల సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించి గరికపత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు



గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం శోభతో.. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి..


కాటవరం గ్రామంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారు

**తూర్పుగోదావరి/సీతానగరం/ ఆగస్టు 21/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండలంలో శ్రావణమాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ విరాజిల్లింది. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని నమ్మే ఈ పవిత్ర దినాన మహిళలు, భక్తులు విశేషంగా పూజల్లో పాల్గొన్నారు. మండలంలోని పురుషోత్తపట్నం, సీతానగరం, రఘుదేవపురం, వంగలపూడి, రామచంద్రాపురం, సింగవరం, కూనవరం, నాగంపల్లి, చీపురుపల్లి, ముగ్గుళ్ళ, కాటవరం, బొబ్బిలంక సహా పలు గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, దివ్య అలంకారాలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి, పలుచోట్ల అన్నసమారాధన కార్యక్రమాలు చేపట్టారు.

# ఆగస్ట్ 24న కలెక్టరేట్ ద ధర్నా జయప్రదం చేయాలి -కోనేటి నరసయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 21:**
ఒంటిమిట్ట మండలం దళితవాడలో మౌలిక వసతులు కోసం భూ పంపిణీ, ఇళ్ల స్థలాలు, స్మశానాలు ఏర్పాటు కోసం, ప్రతి కార్మికుని కనీస వేతనం, రూ 31 వేలు ఇవ్వాలని.

ఆగస్టు 24న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి. వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పి సురేష్ బాబు పిలుపునిచ్చారు

వంటమెట్ట మండల కేంద్రంలో ఆగస్టు 21 శుక్రవారం కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ దళితవాడలో మౌలిక వసతులు కోసం కూటమి ప్రభుత్వం భూ పంపిణీ ఇంటి స్థలాలు స్మశానం ఏర్పాట్లు ఏర్పాటు కోసం ఈ నెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వద్ద ధర్నా జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది ని ఆయన అన్నారు. 14 సంవత్సరముల నుండి నిరుపేదలు భూ పంపిణీకి నోచుకోలేదు ప్రభుత్వ భూమి వేల ఎకరాలు ఉన్న పేదవాడికి ఒక సెంటు భూ పంపిణీ చేయలేదు అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఎస్సీకార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు బ్లాక్ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పునరుద్ధరించాలి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు



కూటమి ప్రభుత్వం మహిళలకు నెలకు 1500 ఇస్తామని ఎన్నికల్లో హామీ అమలు చేయాలన్నారు డప్పు కళాకారులకు వితంతు వికలాంగులకు వృద్ధులకు తదితర పించన్లు అమలు చేయాలన్నారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి అన్నారు. ఒంటిమిట్ట గ్రామ పొలం సర్వే నెంబరు 2050 భూమిలో గత తొమ్మిది సంవత్సరాలు నుండి సాగు లో ఉన్న పేదలకు అర్హులుగా గుర్తించి భూ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు.భూమి ఆక్రమణ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎస్ నరసింహులు, రమణయ్య, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# లోకుల గాంధీ సేవలు స్థిరస్థాయిగా గుర్తుండి పోయేవి

## 5వ వర్ధంతి సభలో వివిధ పార్టీల నేతలు పార్టీ లకు అతీతంగా నివాళులు

**జిల్లాఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 21**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో కీర్తిశేషులు లోకుల గాంధీ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన సోదరులు లోకుల యాదగిరేశ్వరరావు, లోకుల కిరణ్, లోకుల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం జిల్లాల నుంచి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నడింపాలెం కూడలిలో 'మన ఊరుమన జెండా' కార్యక్రమంలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది రక్తదానం చేశారు. మహిళలు సైతం రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా లోకుల యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ.. మారుమూల గిరిజన గ్రామం నుంచి ఐఐటీ మద్రాస్‌లో విద్యనభ్యసించి, ఉన్నత ఉద్యోగం, లక్షల్లో వచ్చే వేతనాన్ని సైతం వదులుకుని ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి లోకుల గాంధీ అని కొనియాడారు. 'లోకుల గాంధీ ట్రస్ట్' ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించారని గుర్తుచేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి



మాట్లాడుతూ గాంధీ సమాజం పట్ల అంకితభావంతో సేవ చేయడం తమకు స్ఫూర్తినిచ్చిందన్నారు. ఏఎస్ఆర్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు మాట్లాడుతూ.. నాయకులు సాధారణంగా పదవుల కోసం పాదయాత్రలు చేస్తారని, కానీ గాంధీ గిరిజన ప్రాంతాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ద్వారపూడి పరమేశ్వరరావు మాట్లాడుతూ.. దేశం, సమాజం తర్వాతే వ్యక్తిగత ప్రయోజనాలు అనే సిద్ధాంతాన్ని లోకుల గాంధీ ఆచరణలో చూపించారని అన్నారు. భిన్న రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపైకి రావడం గాంధీకి సమాజంపై ఉన్న అంకితభావానికి నిదర్శనమన్నారు. వర్ధంతి సందర్భంగా కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు సుమారు 300 గొడుగులను అందజేశారు. వివిధ పార్టీల నాయకులు, యువత, అభిమానులు లోకుల గాంధీతో తమకున్న అనుబంధాన్ని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేవీవీ సత్యనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకాలపాటి రవిరాజు, యువమోర్చా అల్లూరి జిల్లా ఇన్‌చార్జి అడిగర్ల సతీష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, కొయ్యూరు టీడీపీ మండల అధ్యక్షుడు కాకూరి చందరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, వైసీపీ కొయ్యూరు మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, ఉపాధ్యక్షుడు జైతు ప్రభాకర్, కొయ్యూరు మండల బీజేపీ అధ్యక్షుడు సంపరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


# మొగల్తూరు ముద్దుబిడ్డ మెగాస్టార్ చిరంజీవి.

**- సామాన్య కుటుంబం నుంచి మెగాస్టార్‌గా...**
**- మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా రిపోర్టర్ ధనుంజయ్ నుంచి ప్రత్యేక కథనం**

**మొగల్తూరుఆగష్టు21జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించుకున్న నటుడు మెగాస్టార్ చిరంజీవి. సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలోకి అడుగుపెట్టి, తన ప్రతిభకు పదును పెట్టి కష్టపడి పనిచేసే తత్వం, క్రమశిక్షణతో అగ్ర కథానాయకుడిగా ఎదిగి కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. చిరంజీవి 1955 ఆగస్టు 22న పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సమీపంలోని మొగల్తూరులో కొణిదెల శివశంకర వరప్రసాద్‌గా జన్మించారు. తండ్రి కొణిదెల వెంకట్రావు పోలీసు శాఖలో పనిచేశారు. చిన్ననాటి నుంచే నటనపై ఆసక్తి పెంచుకున్న చిరంజీవి, నటనను తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. చెన్నైలోని మద్రాస్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో నటనకు శిక్షణ పొందిన ఆయన 1978లో 'ప్రాణం ఖరీదు' చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ప్రారంభంలో చిన్న పాత్రలు, ప్రతినాయక ఛాయలున్న పాత్రలు పోషించినప్పటికీ, ప్రతి పాత్రను తనదైన శైలిలో మలచుకుంటూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత వరుస విజయాలతో చిరంజీవి స్టార్ హీరోగా ఎదిగారు. ముఖ్యంగా ఆయన డ్యాన్స్, ఫైట్లు, కామెడీ టైమింగ్, నటనలోని సహజత్వం యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. 'ఖైదీ' చిత్రం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచి, చిరంజీవిని అగ్ర కథానాయకుడిగా నిలబెట్టింది. తర్వాత వచ్చిన ఎన్నో చిత్రాలు ఆయన స్టార్‌డమ్‌ను మరింత పెంచాయి. 'స్వయంకృషి', 'రుద్రవీణ', 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'గ్యాంగ్




లీడర్', 'రౌడీ అల్లుడు', 'ఘరానా మొగుడు', 'ముఠా మేస్త్రి', 'ఇంద్ర', 'ఠాగూర్', 'శంకర్ దాదా ఎంబీబీఎస్' వంటి చిత్రాలు ఆయన సినీ ప్రయాణంలోప్రత్యేకస్థానాన్నిసంపాదించుకున్నాయి.నటుడిగా మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత ఉన్న వ్యక్తిగా కూడా చిరంజీవి తనదైన ముద్ర వేశారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అభిమానులను కూడా సేవా కార్యక్రమాల వైపు నడిపించిన ఘనత ఆయనకు దక్కుతుంది. 2008లో చిరంజీవి రాజకీయ రంగంలోకి ప్రవేశించి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్ర మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు.కొంతకాలం రాజకీయాల్లో కొనసాగిన అనంతరం చిరంజీవి తిరిగి సినీ రంగంలోకి అడుగుపెట్టారు. 'ఖైదీ నంబర్ 150'తో రీ-ఎంట్రీ ఇచ్చి తన అభిమానుల్లో ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. అనంతరం 'సైరా నరసింహారెడ్డి',




'ఆచార్య', 'గాడ్‌ఫాదర్', 'వాల్తేరు వీరయ్య', 'భోళా శంకర్' వంటి చిత్రాల్లో నటించారు. ఇటీవలి కాలంలో కూడా విభిన్న కథలను ఎంచుకుంటూ తన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. చిరంజీవి ప్రయాణంలో మరో ప్రత్యేకత ఆయన కుటుంబం. ఆయన సోదరులు నాగబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు తదుపరి తరం రామ్ చరణ్ తదితరులు కూడా సినీ రంగంలో తమదైన గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే చిరంజీవి మాత్రం తనకు వచ్చిన గుర్తింపును కేవలం వారసత్వంగా కాకుండా,దశాబ్దాలకష్టంతోసంపాదించుకున్నస్టార్‌డమ్‌గా నిలబెట్టుకున్నారు. ఒక నటుడిగా ప్రారంభమైన ప్రయాణం అగ్ర కథానాయకుడిగా ఎదుగుదల సామాజిక సేవ రాజకీయ రంగ ప్రవేశం తిరిగి వెండితెరపై ఘనమైన పునరాగమనంఇలా చిరంజీవి జీవితం ఎన్నో మలుపులతో కూడిన స్ఫూర్తిదాయక కథ. ఆగస్టు 22న 71వ పుట్టినరోజు జరుపుకుంటున్న మెగాస్టార్ చిరంజీవికి దేశ వ్యాప్తంగా ఉన్న అభిమానులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి ఒక పేరు కాదు తెలుగు సినీ చరిత్రలో ఒక శకం.

# ప్రత్యేక హోదా సాధించడంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ విఫలం

## కేంద్రాన్ని నిలదీయడంలో ప్రాంతీయ పార్టీలు విఫలమయ్యాయి: డా. షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం, ఆగస్టు 21 (జన సముద్రం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించడంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి విమర్శించారు.
రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, జనసేన పార్టీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యతను ఆయా పార్టీలు విస్మరించాయని అన్నారు.
2014 నుంచి 2018 వరకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ భాగస్వామిగా ఉన్నప్పటికీ ప్రత్యేక హోదాపై కేంద్రంపై తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురాలేదని విమర్శించారు. ఎన్నికలు



సమీపించిన సమయంలో మాత్రమే కేంద్రంతో విభేదాలు వ్యక్తం చేసిందన్నారు.
2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ప్రత్యేక హోదా అంశాన్ని పక్కనపెట్టి కేంద్రంతో రాజీపడిందని డా. మహబూబ్ వలి ఆరోపించారు. ప్రత్యేక హోదాకు బదులుగా ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రత్యేక హోదాపై స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదన్నారు.
ప్రత్యేక హోదా లభించి ఉంటే రాష్ట్రానికి పన్ను రాయితీలు, అధిక కేంద్ర నిధులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు లభించేవని తెలిపారు. పరిశ్రమలు ఏర్పడి యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగేవని అన్నారు. ప్రత్యేక హోదా విషయంలో పాలక పార్టీలు అనుసరించిన వైఖరి వల్ల రాష్ట్ర అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని విమర్శించారు.
ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం రాజీపడకుండా పోరాడే నాయకత్వం అవసరమని, రాష్ట్ర హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని డా. షేక్ మహబూబ్ వలి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రజలు, యువత, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అదుపు తప్పి షాపులోకి దూసుకెళ్లిన ట్రాక్టర్. ఒకరికి స్వల్ప గాయాలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం అదుపు తప్పిన ట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న షాపులోకి దూసుకెళ్లిన సంఘటన కలకలం రేపింది.దొరసానిపాడు నుంచి ద్వారకాతిరుమల వైపు వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి ఏసీ, ఫ్రిడ్జ్ రిపేర్ షాపు లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో అక్కడ తాపీ పని చేస్తున్న దొరసానిపాడు గ్రామానికి చెందిన తొందుర్తి రత్తయ్యకు ట్రాక్టర్ ఢీకొంది. దీంతోఆయనకుస్వల్పగాయాలయ్యాయి. స్థానికు


అదుపు తప్పి షాపులోకి దూసుకెళ్లిన ట్రాక్టర్ - ద్వారకాతిరుమల.

లు వెంటనే ఆయన్ను ద్వారకాతిరుమల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ట్రాక్టర్ తాడేపల్లిగూడెం దగ్గర మంగిపాడు గ్రామానికి చెందినదని, ద్వారకాతిరుమల పరిసర గ్రామాలకు పెంట, ఎరువులు తరలించి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram